

ప్రత్యేక పూజలు, ఆటపాటల్లో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓయూలో ఆదివారం తీజ్ పండుగ ముగింపు వేడుకలో భాగంగా మహిళావసతి గృహం నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈనాడు హైదరాబాద్

HMDA

సోమవారం 14 ఆగస్టు 2017 | 24 పేజీలు



బాలీవుడ్ భామ బిపాషాబాసు ఆదివారం జూబ్లీహిల్స్‌లో సందడి చేశారు. ఇక్కడ ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రత్యేక ఆహార్యంతో హాజరై ఆకట్టుకొన్నారు.

నీటి లెక్క ఇక పక్కా!



- గృహ నల్లాలకు ఏఎంఆర్ మీటర్లు
- పకడ్బందీ రీడింగ్‌తో వృథాకు అడ్డుకట్ట
- జలమండలి యోచన

9.7 లక్షలు గ్రేటర్‌లోని నల్లాలు

85 శాతం ఇళ్లలో ఉన్నవి

3.5 లక్షలు సక్రమంగా పనిచేస్తున్న మీటర్లు

40 శాతం సరఫరా చేస్తున్న నీటిలో లెక్క తేలనిది

ఈనాడు, హైదరాబాద్

తాగునీటి వృథాను అరికట్టడంతోపాటు రెవెన్యూ నష్టాలను తగ్గించుకునేందుకు జలమండలి కొత్త ప్రణాళిక సిద్ధం చేస్తోంది. గృహ నల్లాలకు ఆటోమేటిక్ మీటర్ రీడర్లు(ఏఎంఆర్) అమర్చాలని యోచిస్తోంది. ప్రస్తుతం 25 ఎంఎం అంతకంటే పెద్ద సైజు నల్లాలకు మాత్రమే ఈ మీటర్లు ఉన్నాయి. గృహ నల్లాలకు సాధారణ మీటర్లనే కొనసాగిస్తున్నారు. తరచూ మొరాయించడం, రీడింగ్‌లో హెచ్చు తగ్గుల వల్ల సరఫరా చేస్తున్న నీటికి సరైన లెక్కలు ఉండటం లేదు. ఫలితంగా జలమండలి భారీ స్థాయిలో రెవెన్యూ నష్టాలను మూటగట్టుకొంటోంది. పరోక్షంగా ఈ ప్రభావం కొత్త ప్రాజెక్టులపై పడుతోంది. ఈ నేపథ్యంలో అన్ని నల్లాలకు ఏఎంఆర్ మీటర్లు బిగించే విషయాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఉన్నతాధికారులు తాజాగా నిర్ణయించారు. ఇప్పటికే పలు ఏజెన్సీలు వీటిపై అధికారులకు వివరాలు అందించాయి.

గ్రేటర్‌లో చాలా నల్లాలకు మీటర్లు ఉన్నా అవి పనిచేయక అలంకారప్రాయంగా మారాయి. ఆయా ప్రాంతాల్లో డాకెట్ ఆధారంగా నీటి బిల్లులను అందిస్తున్నారు. అంటే 2-3 వేల నల్లాలు ఉన్న ఒక ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకొని అక్కడ సరాసరి బిల్లు లెక్కకట్టి.. దానినే ఆ ప్రాంతంలోని వినియోగదారులందరికి వర్తింపజేస్తున్నారు. ఈ విధానం వల్ల కొన్నిసార్లు ఎక్కువ నీళ్లు వాడుకున్న వారికి తక్కువ ... తక్కువ నీళ్లు వాడుకుంటే ఎక్కువ బిల్లులు వస్తున్నాయి. దీంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఇక జలమండలి రోజు సరఫరా చేస్తున్న నీటిలో లెక్కలు తేలనిదీ ఎక్కువగానే ఉంది. సరైన మీటరింగ్ విధానం లేకపోవడం, వృథా, లీకేజీలు, అక్రమ కనెక్షన్ల వల్ల ఈ పరిస్థితి ...మిగతా 4లో



'నమస్కారం' చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ఆదివారం కొన్ని సంస్థలు సికింద్రాబాద్‌లో 'స్వచ్ఛ నమస్కార్ వాక్'ను నిర్వహించాయి. యువత పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

గోల్కొండ కోటపై భారీ బందోబస్తు



ఆదివారం సన్నాహక పరేడ్‌లో పోలీసులు

- 'స్వాతంత్ర్య' వేడుకలకు 5 వేల మంది పోలీసులు
- వాహనదారులకు అనువుగా పార్కింగ్ ఏర్పాట్లు

వివరాలు... II లో

త్వరలో.. 30 కి.మీ.



- పట్టాలెక్కనున్న మెట్రో
- మియాపూర్ నుంచి నాగోల్ వరకు పనుల పూర్తికి సీఎం ఆదేశం
- యుద్ధప్రాతిపదికన అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ నిర్మాణం

ఈనాడు, హైదరాబాద్

మెట్రో రైలును పాక్షికంగా అందుబాటులోకి తెచ్చేందుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మియాపూర్ నుంచి నాగోల్ వరకు రాకపోకలు ప్రారంభించడానికి రెండు కారిడార్లలోని మిగిలిన పనులను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు హైదరాబాద్ మెట్రోరైలు, ఎల్ అండ్‌టీ మెట్రోరైలు అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కారిడార్-1లో మియాపూర్ - అమీర్‌పేట ..13 కి.మీ., కారిడార్-3లో నాగోల్ - అమీర్‌పేట.. 17 కి.మీ. మార్గాలను సిద్ధం చేస్తున్నారు. నవంబరు నెలాఖర్లో ప్రధాని ప్రారంభించే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నట్లు సమాచారం. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించాలని సీఎం మంత్రి కేటీఆర్‌కు సూచించారు.

ఈ మార్గాలు అందుబాటులోకి వస్తే ...మిగతా 4లో

ఇలా ఉంటుంది...

- అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ కారిడార్-1 (మియాపూర్-ఎల్బీనగర్), కారిడార్-3 (నాగోల్-రాయదుర్గం) అనుసంధానించే ఒక ప్రత్యేకమైన స్టేషన్. 2 లక్షల చ.అ. విస్తీర్ణంలో ఎన్నో ప్రత్యేక వసతులతో నిర్మిస్తున్న ఈ స్టేషన్ దేశంలోనే అతి విశిష్టమైన మెట్రో స్టేషన్‌గా మెట్రో ఎండీ పేర్కొన్నారు.
- ప్లాట్‌ఫాం ఎత్తు 92 అడుగులు .. పైకప్పు ఎత్తు 112 అడుగులు. ఆధునిక విమానాశ్రయాలను తలపించేలా అధునాతనమైన ఉక్కు స్తంభాలతో, రూఫింగ్ పరికరాలతో నిర్మాణం చేపడుతున్నారు.
- స్టేషన్ మూడు అంతస్తుల్లో నిర్మిస్తూ అనుసంధానిస్తున్నారు. పైన కారిడార్-1 వెళితే.. కింద కారిడార్-3 రైళ్లు వెళతాయి. సాంకేతిక హంగులతో గదులు, ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ గేట్లు, టికెటింగ్ గదులు ఉంటాయి. ఇరువైపులా 16 లిఫ్టులు, 12 ఎస్కలేటర్లు, 12 మెట్ల దారులు ఏర్పాటు చేస్తారు.



పంద్రాగస్టును పురస్కరించుకొని ఆదివారం చక్ దే ఇండియా పేరుతో మాదాపూర్‌లో నిర్వహించిన సైకిల్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది.

'షీ ఫర్ హర్' ఫలితాలు షురూ

విద్యార్థులను వేధిస్తున్న ప్రబుద్ధుడికి రిమాండ్


రామ్అవతార్ యాదవ్

నాగోలు: ఈవ్‌టీజింగ్ బెడద నుంచి యువతులను రక్షించేందుకు రాచకొండ కమిషనరేట్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో వినూత్నంగా రూపొందించిన 'షీ ఫర్ హర్' విభాగానికి ఆదివారం మొదటి ఫలితం దక్కింది. ఎల్బీనగర్ ఠాణా పరిధిలోని ఓ వసతి గృహం విద్యార్థినులకు ఏడాది కాలంగా ఫోన్‌లో అసభ్య సందేశాలు పంపుతూ వేధిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. షీటీమ్స్ రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ ఆదేశాలతో షీటీమ్స్ ఇన్‌ఛార్జి స్నేహిత ఆధ్వర్యంలో ఒక్కో కళాశాల నుంచి ఎంపిక చేసిన ఇద్దరేసి విద్యార్థినులను 'షీ ఫర్ హర్'గా నియమించారు. ఇబ్రహీంపట్నంలోని ఓకళాశాలకు చెందిన విద్యార్థినుల వసతి గృహం ఎల్బీనగర్‌లో ఉంది. అందులో ఉండే 50 మంది విద్యార్థినులలో 15 మందికి ఏడాది కాలంగా ఓ గుర్తుతెలియని ఫోన్ నంబరు నుంచి అసభ్య సందేశాలు వస్తున్నాయి. సదరు ఫోన్ నంబరును బ్లాక్ చేసినా.. మరో నంబరు నుంచి సందేశాలు వస్తున్నాయి. ఇటీవల సదరు కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు షీ ఫర్ హర్‌గా నియమితులైయ్యారు. వారిలో ఓ విద్యార్థిని సదరు వసతి గృహంలోనే ఉంటోంది. దీంతో బాధిత విద్యార్థినులు ఈ విషయాన్ని ఆమెకు తెలిపారు. ఆమె విషయాన్ని నేరుగా ఎల్బీనగర్ షీటీమ్స్ ఇన్‌ఛార్జీ రవీందర్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో వెనువెంటనే స్పందించిన షీ బృందాలు నిందితుడిని రామ్అవతార్ యాదవ్‌గా గుర్తించి అరెస్టు చేశాయి. సదరు నిందితుడు గతేడాది అదే వసతిగృహంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసి మానేశాడు. అప్పట్లో అక్కడ చదివే విద్యార్థినుల ఫోన్ నంబర్లు సేకరించాడు. వారికి అసభ్య సందేశాలు పంపుతూ వేధిస్తున్నాడు. విషయం షీ బృందం దృష్టికి రావడంతో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని అరెస్టు చేయడంలో చొరవ చూపిన షీ ఫర్ హర్ ప్రతినిధికి పోలీసులు, వసతిగృహం, కళాశాల విద్యార్థులు, యాజమాన్యం అభినందనలు తెలిపారు.

వేధింపులు తాళలేక భర్తను హతమార్చిన భార్య

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: వేధింపులను తాళలేక నిద్రిస్తున్న భర్తను.. భార్య రోకలితో దారుణంగా కొట్టి చంపిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించింది. హత్యానంతరం నిందితురాలు పోలీసుల ఎదుట లొంగిపోయింది. జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టీఎస్.ఉమామహేశ్వరరావు కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఏసు(40), భార్య రోజమ్మతో కలిసి పదిహేను సంవత్సరాల క్రితం కాప్రా పరిధిలోని న్యూ ఇందిరానగర్‌కు ఉపాధి నిమిత్తం వలస వచ్చాడు. ఏసు చెత్త నిర్వహణ కేంద్రంలో ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తూ ఉపాధి పొందుతున్నాడు. వీరికి ముగ్గురు సంతానం. భార్యా భర్తలిద్దరి మధ్య నిత్యం గొడవలు జరుగుతుండేవి. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి వారికి నచ్చజెప్పారు. ఏసు బంధువులు కూడా ఇదే ప్రాంతంలో నివసిస్తుంటారు. ఈనెల 12న ఏసు అతిగా మద్యం సేవించి భార్యతో ఘర్షణపడి నిద్రపోయాడు. అర్ధరాత్రి దాటిన తరువాత రోజమ్మ భర్తను చంపేయాలని నిశ్చయించుకుంది. వెంటనే ఇంట్లోని రోకలి తీసుకుని నిద్రిస్తున్న భర్త తలపై మోది హత్య చేసింది. భర్త శవం ముందే రాత్రంతా కూర్చుండిపోయింది. తెల్లవారిన తరువాత సమీపంలో నివసించే ఏసు బంధువులకు విషయం తెలిపి నిందితురాలు జవహర్‌నగర్ ఠాణాలో లొంగిపోయింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఐసీయూలోనే ట్రైనీ మహిళా కానిస్టేబుల్

హిమాయత్‌సాగర్ వద్ద కారు ప్రమాద ఘటనలో వీడని మిస్టరీ ● మమత కోలుకుంటేనే వివరాలు తెలిసేది..

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ ఠాణా పరిధిలోని హిమాయత్‌సాగర్ లార్డ్స్ కళాశాల సమీపంలో చెట్టును కారు ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన ఎస్సై మహ్మద్‌ఖలీల్ కారులో ట్రైనీ మహిళా కానిస్టేబుళ్లు కీర్తి, మమతలు ఎందుకు ఎక్కారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. శనివారం రాత్రి కారు ప్రమాదంలో ఎస్సై సంఘటనా స్థలంలో మృతి చెందగా, కీర్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంగతి తెలిసిందే. మమత తీవ్ర గాయాలతో ఐసీయూలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం మమత వివరాలు వెల్లడించే పరిస్థితిలో లేదని వైద్యులు తెలిపినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. తలకు బలమైన గాయమైన కారణంగా ఎక్కువగా మాట్లాడించొద్దని వైద్యులు పేర్కొన్నట్లు ఆయన చెప్పారు. అయితే అంతకుముందు పోలీసులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె పొడిపొడిగా సమాధానం ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు కీర్తి మృతదేహానికి ఆదివారం ఉస్మానియా ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదివారం నుంచి సెలవులు ఉన్నందున బస్‌లో ఇంటికి వస్తున్నట్లు కీర్తి ఫోన్‌లో పేర్కొందని ఆమె కుటుంబ సభ్యులు చెప్పినట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు. ఇదిలా ఉండగా ఎస్సై మహ్మద్‌ఖలీల్ వికారాబాద్‌లో తన విధులు ముగించుకొని శనివారం మధ్యాహ్నం 3.30గంటలకు అక్కడి నుంచి బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు. ఆయన కాళీమందిర్ దగ్గర సంధ్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఖలీల్ ఇంటికి వస్తుండగా తెలంగాణ పోలీస్ అకాడమిలో శిక్షణ పొందుతున్న మహిళ కానిస్టేబుళ్లు కీర్తి, మమతలు బయట బస్‌స్టాప్ వద్ద వేచి ఉన్నట్లు తెలిసింది. అదే దారిలో వస్తున్న మహ్మద్‌ఖలీల్‌ను లిఫ్ట్ అడగడంతో వారిని కారులో ఎక్కించుకున్నట్లు సమాచారం. ఇద్దరిలో ఒకరు రామంతాపూర్, ఒకరు అంబర్‌పేట్ వెల్లాల్సి ఉండగా వారిని డ్రాప్ చేయడానికి ఎస్సై హిమాయత్‌సాగర్ మీదుగా వెళ్తున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.


ప్రమాదంలో చెట్టును ఢీకొన్న కారు(పాతచిత్రం)

ఎస్ఐకి ఘనంగా వీడ్కోలు

గుండుమాల్ కోస్గి గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఐ ఖలీల్‌కు అధికారిక లాంఛనాలతో కోస్గి మండలం గుండుమాల్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. స్థానిక మసీదులో ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఊరేగింపుగా శ్మశానవాటికకు తీసుకువెళ్లారు.

ఎస్ఐగా కొనసాగుతున్న ఖలీల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించారు. వికారాబాద్ ఎస్ఐ బాగప్ప ఆధ్వర్యంలో పోలీసులు వాయిద్యం మోగిస్తూ తుపాకులతో గౌరవ వందనం చేశారు. పోలీసులు మౌనం పాటించారు. గాలిలో కాల్పులు జరిపి లాంఛనంగా అంత్యక్రియలు నిర్వహించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ఎస్ఐలు, పోలీసులు పూలమాలలు వేసి ఘనంగా అంత్యక్రియలు పూర్తి చేశారు. గ్రామ సర్పంచి సురేష్‌రెడ్డి, ఎస్ఐ కృష్ణ పాల్గొన్నారు.



శిల్పారామం, సైబర్‌టవర్స్ వద్ద ఆటోవాలాల విన్యాసాలివి. రోడ్డుకు మధ్యలో చేరి ప్రయాణికుల కోసం పోటీ పడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్నారు.

ఓయూ నకిలీ డిగ్రీ ధ్రువపత్రంతో మోసం

గోల్నాక, న్యూస్‌టుడే: ఓయూ డిగ్రీ ధ్రువపత్రం ఇప్పిస్తానని యువకుడిని మోసగించిన సంఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... అంబర్‌పేటలో నివాసం ఉండే సాయికిరణ్ ఇంటర్ పూర్తి చేశాడు. డిగ్రీ చదువుకోకుండా చదువు మధ్యలో నిలిపివేశాడు. వనస్థలిపురంనకు చెందిన కార్తీక్ ఓయూ బీకాం డిగ్రీ ధ్రువపత్రం ఇప్పిస్తానని సాయికిరణ్‌ను నమ్మించాడు. ధ్రువపత్రానికి రూ.80 వేలు ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ముందుగా రూ.20 వేలు తీసుకున్నాడు. నల్గొండకు చెందిన నందికేశ్వర్ ద్వారా సరూర్‌నగర్‌లో ఉండే లచ్చిరెడ్డిని సర్టిఫికెట్ కోసం సంప్రదించారు. అతను వీరికి సాయికిరణ్ పేరుతో ఒక ధ్రువపత్రం తయారు చేసి ఇచ్చాడు. అనంతరం కార్తీక్ మిగిలిన రూ.60 వేలు తీసుకున్నాడు. ఈ ధ్రువపత్రం నకిలీదిగా గుర్తించిన సాయికిరణ్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

టైల్స్ తయారీ పరిశ్రమలో అగ్నిప్రమాదం

ఇంజాపూర్(తుర్కయాంజాల్): విద్యుదాఘాతంతో ఓ టైల్స్ పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పరిశ్రమ యజమానికి మంటలంటుకుని తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇంజాపూర్ గ్రామంలో పిట్ట చెన్నారెడ్డి అనే వ్యక్తికి చెందిన రేకుల షెడ్డును వెంకటకృష్ణ అనే వ్యక్తి అద్దెకు తీసుకుని బెల్ డిజైనర్ పరిశ్రమ పేరుతో టైల్స్ తయారు చేస్తున్నాడు. కాగా ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా విద్యుదాఘాతం ఏర్పడి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో యజమాని వెంకటకృష్ణకు మంటలంటుకొని తీవ్ర గాయాలవడంతో అపస్మారకస్థితికి చేరుకున్నాడు. అతని పరిస్థితి విషమంగా ఉందని, చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పేశారు. నష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. వనస్థలిపురం పోలీసులు వివరాలు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.


పరిశ్రమలో ఎగిసిపడుతోన్న మంటలు, దట్టమైన పొగలు

వ్యభిచారం చేయమని కుమార్తెను వేధిస్తున్న కన్నతల్లి

పోలీసులను ఆశ్రయించిన బాలిక

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: కన్నతల్లే స్వయంగా తన కుమార్తెను వ్యభిచారం చేయాలని వేధింపులకు గురిచేయడంతో బాధిత యువతి పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ఓ కుటుంబానికి చెందిన భార్యభర్తలు విభేదాలతో వేరుగా ఉంటున్నారు. భర్త నుంచి విడిపోయిన భార్య తన కుమార్తెతో కలిసి నివసిస్తుంది. ఈ క్రమంలో వివాహిత అదే ప్రాంతంలో ఉన్న మరో వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఆమె కుమార్తె(17)ను కొన్నిరోజులుగా సదరు వ్యక్తి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. యువతి ఈ విషయంపై తల్లికి వివరించింది. తల్లి యువతిని మందలించి అతడికి సహకరించమని చెప్పింది. అతడు డబ్బులు ఇస్తాడని జీవితం బాగుంటుందని ప్రేరేపించింది. దీంతో బయపడిన యువతి తన తండ్రి వద్దకు వెళ్లిపోయింది. యువతి తన మాట వినకపోవడంతో తల్లి యువతిని బెదిరించసాగింది. నా మాట వినకపోతే ఆత్మహత్య చేసుకుంటానని, నీ ప్రవర్తన బాగాలేదని ఇప్పటికే పలువురితో శారీరక సంబంధాలున్నాయని ప్రచారం చేస్తానని తల్లి బెదిరించింది. వేధింపులు భరించలేక బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

సహోద్యోగినికి యువకుడి వేధింపులు

నాగోలు, న్యూస్‌టుడే: సహోద్యోగినిని లైంగికంగా వేధిస్తున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించిన సంఘటన ఎల్బీనగర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై నర్సింహ కథనం ప్రకారం.. వనస్థలిపురంలో నివసించే ఓ వివాహిత(32) శివగంగనగర్‌లోని ఓ డ్యాన్స్ అకాడమీలో నృత్య శిక్షకురాలిగా పనిచేస్తోంది. అదే సంస్థలో పనిచేసే శ్రీశంకర్‌నగర్‌కు చెందిన ఇసాక్ రూబిన్ (28) వద్ద ఆమె రూ.27 వేలు చేబదులు తీసుకుంది. ఆ సొమ్మును వసూలు చేసేందుకు ఇస్సాక్ ఆ మహిళను అసభ్య పదజాలంతో వేధించడం మొదలుపెట్టాడు. ఈ నెల 10వ తేదీన అకాడమీలో ఒంటరిగా ఉన్న ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో బాధితురాలు ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి ఆదివారం ఇసాక్ రూబిన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కళాంజలిలో ఆధునిక వస్త్రశ్రేణి



కళాంజలిలో మగువల మనసు దోచే ఆధునిక వస్త్ర శ్రేణి కొలువుదీరింది. ఈ తరం అమ్మాయిలు మెచ్చే విధంగా.. ఏ సందర్భంలోనైనా ధరించేందుకు తగ్గట్టుగా సరికొత్త డిజైన్లు వచ్చాయి. – ఈనాడు, హైదరాబాద్

జై జవాన్..!

- నగరం నుంచి 2800 కిలోమీటర్ల ఫ్లాగ్ రైడ్ యాత్రకు శ్రీకారం
- 15న రామేశ్వరంలోని అబ్దుల్ కలాం నివాసంలో జాతీయ పతాకావిష్కరణ

న్యూస్‌టుడే, కాచిగూడ

వీర జవాన్లకు నివాళిగా వారి సేవలను యువతకు తెలియజేయాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటకు చెందిన వండరర్స్ బుల్లెటీర్స్ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు బుల్లెట్లపై తిరంగా యాత్ర (ఫ్లాగ్ రైడ్)కు శ్రీకారం చుట్టారు. బుల్లెట్లపై తొమ్మిది మంది యువకులు చెన్నైలోని ఆర్మీ క్యాంపునకు చేరుకుని అక్కడ జవాన్లకు ఘనంగా నివాళులర్పిస్తారు. అక్కడి నుంచి బయలుదేరి స్వాతంత్ర్య దినోత్సవం రోజున రామేశ్వరంలోని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నివాసంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తారు. 2800 కిలోమీటర్ల వీరి సుదీర్ఘ బుల్లెట్ల యాత్ర నగరంలోని అంబర్‌పేట నుంచి శుక్రవారం ప్రారంభమైంది.



శుక్రవారం నగరం నుంచి బయలుదేరుతున్న బుల్లెటీర్స్ బృందం

2002లో ప్రారంభం

నగరంలోని బోయిన్‌పల్లికి చెందిన వ్యాపారి లలిత్ జైన్ వండరర్స్ బుల్లెటీర్స్ ఆఫ్ హైదరాబాద్‌ను 2002లో ఏర్పాటు చేశారు. ఇందులో 4000 మంది సభ్యులు ఉండగా వీరిలో 800 మంది క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు. ప్రారంభంలో పలు అంశాలపై సంస్థ సభ్యులు నగరవాసులను చైతన్యవంతులను చేసేవారు. ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణాలను ధరించాలని, రద్దీ రహదారులపై అంబులెన్స్‌లకు వాహనదారులు దారి ఇవ్వాలని, భ్రూణ హత్యలను నివారించాలని, స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, మొక్కలను నాటాలని సభ్యులు బుల్లెట్లపై ప్రచారం నిర్వహించేవారు.

గత ఏడాది..

దేశ సరిహద్దుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు రక్షణ కల్పిస్తున్న వీర జవాన్లకు కృతజ్ఞతగా అంబర్‌పేట పటేల్‌నగర్‌కు చెందిన గంధమల్ల ప్రవీణ్‌కుమార్‌గౌడ్, గోల్నాక జైస్వాల్ గార్డెన్‌కు చెందిన పవన్‌గౌడ్‌లు తమ స్నేహితులతో కలిసి 2016లో 3900 కిలోమీటర్ల బులెట్ల యాత్ర చేపట్టారు.

రైడ్ టీషర్ట్ ఆవిష్కరణతో ప్రారంభం

అంబర్‌పేటలో బుల్లెట్ల తిరంగా యాత్ర ప్రవీణ్ కుమార్‌గౌడ్, పవన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 11న మొదలైంది. ఈ యాత్రలో మరో ఏడుగురు యువకులు పాల్గొంటున్నారు. యాత్రను వండరర్స్ బుల్లెటీర్స్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకులు లలిత్ జైన్ రైడ్ టీషర్ట్‌ను ఆవిష్కరించి ప్రారంభించారు. ఇక్కడి నుంచి చెన్నైకి చేరుకుని అక్కడ ఆర్మీ క్యాంపులో వీర సైనికులకు నివాళులర్పిస్తారు. ఈ నెల 15 నాటికి రామేశ్వరంలోని మాజీ రాష్ట్రపతి, దివంగత అబ్దుల్ కలాం ఇంట్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆయన సేవలను మననం చేసుకుంటారు. అక్కడి నుంచి భారత్-శ్రీలంక సరిహద్దుల్లోని ధనుష్కోటిలో ఆర్మీ బేస్ క్యాంపునకు చేరుకుని అక్కడి అధికారులను కలుస్తారు. కోయంబత్తూరులోని ఆర్మీ క్యాంపునకు చేరుకుని వీర జవాన్లకు అంజలి ఘటిస్తారు.




ఒడిశా గోపాలపూర్ క్యాంపు వద్ద ప్రవీణ్‌కుమార్‌గౌడ్, పవన్‌గౌడ్(పాత చిత్రం)





జూబ్లీహిల్స్ రోడ్డు నం.36లోని టాలీవుడ్ నటుడు రెజ ఆస్థారియన్‌కు చెందిన ఆల్మాస్ ప్యాలెస్ హోటల్‌లో బాలీవుడ్ నటులు సందడి చేశారు. 'బాబుమోసియా బందూక్‌బాజ్' పేరుతో నిర్మితమైన చిత్రంలో నటించిన నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ, బిడిత బాగ్ విచ్చేశారు. 'ది గ్రాండ్ లావిష్ బఫెట్'ను ప్రారంభించారు. ఆహారం ఆస్వాదిస్తూ సినిమా విశేషాలు పంచుకున్నారు. నిర్వాహకులు రెజ ఆస్థారియన్, మంజూర్ ముస్తఫా మాట్లాడుతూ 75 రకాల వంటకాలతో బఫెట్‌ను ఏర్పాటు చేశామన్నారు. – న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్


అతిపెద్ద పర్యావరణ గణనాథుడు



కవాడిగూడ,న్యూస్‌టుడే: నగరంలో అతిపెద్ద పర్యావరణ గణనాథుడు రూపుదిద్దుకుంటున్నారు. లోయర్ ట్యాంక్‌బండ్ గోశాల సమీపంలోని మోతీలాల్ నెహ్రూనగర్‌లో 70 అడుగుల ఎత్తు గల మండపం నిర్మించారు. అందులో 65 అడుగుల ఎత్తు కలిగిన పర్యావరణ గణనాథుడిని తయారుచేస్తున్నారు. విగ్రహం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. యంగ్‌మెన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళి నేతృత్వంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నారు. బెంగాల్ నుంచి వచ్చిన పది మంది కళాకారులు ఇరవై రోజులుగా శ్రమిస్తున్నారు. తొలుత సరుపు కర్రలతో డెబ్బై అడుగుల ఎత్తు మండపం నిర్మించారు. తర్వాత సరుపు కర్రలను వరుసగా మెట్లులాగా కట్టారు. నాణ్యమైన వరిగడ్డితో తల, కాళ్లు, చేతులు, బొజ్జ తదితర ఆకారాలను అమర్చారు. గడ్డితో చేసే పనులు పూర్తి కావడంతో బెంగాల్ నుంచి రైలులో తెప్పించిన నాణ్యమైన గంగ మట్టిని పైన పూస్తున్నారు. ఆ తర్వాత సహజరంగులను అద్దుతారు. ఈ నెల 25 గణేశ్ చవితి నాటికల్లా పనులు పూర్తవుతాయని నిర్వాహకుడు మురళి తెలిపారు. గతంలో ఇలాగే భారీ పర్యావరణ గణనాథుడిని ప్రతిష్ఠించినపుడు హుస్సేన్‌సాగర్‌కు తరలించేందుకు వీలు కాలేదు. దీంతో అగ్ని మాపక శకటంతో మండపంలోనే గంగ మట్టిని కరిగించారు. ప్రస్తుతం పూర్తి జాగ్రత్తలు తీసుకుని ఏర్పాట్లు చేస్తుండం విశేషం.

చేజారిన చేవాణి

చేవాణితో ప్రతి ఒక్కరికీ విడదీయరాని బంధం ఏర్పడింది. డిజిటల్ లావాదేవీలు పెరిగాక వినియోగం, అవసరం మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో మీరు కష్టపడి కొనుక్కున్న మీ కలల చేవాణిని చోరులు కొల్లగొట్టారు. మీరు డీలా పడిపోయారు. కష్టపడి కొన్నాం.. ఎంతో సమాచారాన్ని పొందుపరిచాం.. ఇప్పుడెట్లా అని బాధపడిపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేయకుండా.. ఫిర్యాదు మాత్రమే తీసుకున్నారు. కేసు నమోదు చేస్తే బీమా వచ్చే అవకాశం ఉందన్న మీ ఆశలు అడియాశలయ్యాయి. చేవాణి చోరీ సంఘటనల్లో బాధితుల పరిస్థితి మెజార్టీ ఇలాగే ఉంది. ఎస్సార్‌నగర్ నేర విభాగం పోలీసులు చేస్తున్న కృషి కారణంగా 6 నెలల్లో 300 మంది బాధితుల చేవాణులు చేజిక్కడం విశేషం.



చేతికొస్తోంది!



పోయిన ఫోన్‌ను సంబంధితుడికి అందజేస్తున్న పోలీసు అధికారులు

న్యూస్‌టుడే, అమీర్‌పేట

చోరీకి గురైన చేవాణి ఐఎంఈఐ నంబర్లను పోలీసులు అన్ని మొబైల్ సంస్థల సర్వీస్ ప్రొవైడర్లకు పంపుతారు. సర్వీస్ ప్రొవైడర్లతో పోలీసులు వ్యవహరించే తీరు కూడా పోయిన చేవాణిలను గుర్తించడంలో ఎంతో కీలకం. దొంగిలించిన ఫోన్లను చోరులు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరు. ఎవరికో ఒకరికి అమ్మేస్తారు. ఇలా కొన్ని ఫోన్లలో ఏపీ నెట్‌వర్క్‌లకు చెందిన నంబర్లను వాడుతున్నారో సర్వీస్ ప్రొవైడర్లు పోలీసులకు అందిస్తారు. చరవాణి ఎక్కడుందో, ఎవరి చేతుల్లో ఉందో తెలుసుకునే పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వారిని కనిపెట్టి స్వాధీనం చేసుకుంటున్నారు. ఎస్సార్‌నగర్ పోలీసులు ఈ ప్రక్రియలో సమర్థంగా వ్యవహరిస్తుండటం వల్ల, పోయిన పలు చరవాణులను తిరిగి స్వాధీనం చేసుకోగలుగుతున్నారు. అత్యంత ఖరీదైన పలు బ్రాండ్ల ఫోన్లను స్వాధీనం చేసుకోగలిగారు.

ప్రయోగం విజయవంతం

చరవాణుల చోరీ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ఎస్సార్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, డీఎస్సై శ్రీనివాస్ వాటిని కనిపెట్టడం కోసం ప్రత్యేక బృందాన్ని నియమించారు. ఎప్పటికప్పుడు సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా సమాచారం సేకరిస్తారు. సమాచారం ఆధారంగా తమ సిబ్బందిని పంపుతూ చరవాణులను స్వాధీనం చేసుకుంటున్నారు. చోరీ చేసిన ఫోన్లను అమాయకంగా, తెలియక కొనుగోలు చేసిన వారిని పోలీసులు వదిలేస్తున్నారు. తమకు ఫోన్ అమ్మిన వ్యక్తిని కొనుగోలుదారులు గుర్తించే పక్షంలో నిందితులను, కావాలనే చోరీ ఫోన్లను కొనుగోలు చేసేవారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారు. ఇటీవల 15 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

- సత్ఫలితాలనిస్తున్న ఎస్సార్‌నగర్ పోలీసుల ప్రయోగం
- 6 నెలల్లో 300 సెల్‌ఫోన్లు స్వాధీనం.. తిరిగి అప్పగింత
- ఆనందం వ్యక్తం చేస్తున్న సంబంధికులు



శభాష్ శ్రీనివాస్

ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హోంగార్డు శ్రీనివాస్‌కు ప్రత్యేకించి పోయిన చరవాణులను గుర్తించే పనిని అప్పగించారు. అతను 24 గంటల పనిచేస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలందుకుంటున్నాడు. ఇటీవల రూ.3 లక్షల విలువ చేసే 20 ఖరీదైన చేవాణులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా శ్రీనివాస్ పని తీరును ప్రశంసించారు. క్రైం విభాగంలో కంప్యూటర్‌పై పనిచేస్తూ పోయిన చరవాణుల ఐఎంఈఐ నంబర్లను ఆయా సర్వీస్ ప్రొవైడర్లకు పంపడం, తిరిగి వాటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించడం, పోయిన చరవాణి ఏ ప్రాంతంలో ఉందో గుర్తించడం, వివరాలను అధికారులకు అందిస్తుండటంతో స్వాధీనం చేసుకొనే ప్రక్రియ సులభతరంగా మారిందని డీఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

రహదారులపైనే విక్రయం

చోరీ చేసిన చరవాణులను దొంగలు ఎక్కువగా రోడ్లపైనే విక్రయిస్తుంటారు. ఇందుకు వారు బాలలను ఎంచుకుంటున్నారు. తమ ఇంట్లో ఇబ్బందులున్నాయని, తల్లిదండ్రులు అనారోగ్యంతో బాధపడుతున్నారని, తమ వద్ద ఉన్న విలువైన చేవాణిని తక్కువ ధరకే ఇస్తామని చెప్పే బాలలు అమాయకులకు చరవాణులను అంటగడుతుంటారు. ఇలా కొనేవారే ఎక్కువగా మోసపోతున్నారు. మరి కొన్ని సందర్భాల్లో చోరీ ఫోన్లను రాష్ట్రం దాటిస్తుంటారు. నగరంలోని జగదీష్ మార్కెట్‌లో చోరీ చేవాణులను కొనుగోలు చేసే రెండు ముఠాలు పనిచేస్తున్నాయని ఎస్సార్‌నగర్ పోలీసులు గుర్తించారు.

నగరంలో సంచరిస్తున్న ముఠాలు

మల్లేపల్లి సమీపంలోని మాంగార్ బస్తీ, మీర్‌పేట సమీపంలోని నందనవనం ప్రాంతాలకు చెందిన కొన్ని ముఠాలు నగరంలో చరవాణులను ఎక్కువగా చోరీ చేస్తున్నాయని ఎస్సార్‌నగర్ పోలీసులు గుర్తించారు. రద్దీ ప్రాంతాలతో పాటు రైతుబజార్లు, బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం, రద్దీ బస్‌స్టాప్‌లు, వారాంతపు సంతల వద్ద వీరు హస్తలాఘవం ప్రదర్శిస్తున్నారు. తస్కరించడంలోనూ ఈ ముఠాలు చిన్నారులను వాడుకొంటున్నారు. ఒక్క ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లోనే చరవాణి చోరీలపై రోజూ 5-6 ఫిర్యాదులందుతుండడం గమనార్హం.

నమ్మలేకపోయాను: లావణ్య

ఎంతో ఇష్టంతో కొనుక్కున్న ఫోన్ పోవడంతో ఏడుపొచ్చింది. పోలీసులకైతే ఫిర్యాదు చేశాను కాని దొరుకుతుందనే నమ్మకం లేదు. అయితే ఫోన్ దొరికిందని, వచ్చి తీసుకుపొమ్మని ఠాణా నుంచి ఫోన్ వస్తే నమ్మలేకపోయాను. తిరిగి ఫోన్ దక్కడం ఎంతో సంతోషంగా ఉంది.

నాన్న ప్రేమగా కొనిచ్చారు: మజర్

నాన్న ఎంతో ప్రేమగా ఫోన్ కొనిచ్చారు. ఇటీవల బస్సులో ప్రయాణిస్తుండగా దాన్ని ఎవరో దొంగిలించారు. చాలా బాధేసింది. పోలీసులకు ఫిర్యాదు చేశాను. మరో ఫోన్ కొనుక్కుందామనుకునేలోపు తన ఫోన్ దొరికినట్టు కబురొచ్చింది. ఏదేమైనా నాన్న కొనిచ్చిన ఫోన్ కదా... ఆనందంగా ఉంది.

నీటి లెక్క ఇక పక్కా!

(మొదటి పేజీ తరువాయి) ఏర్పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా సరే ఈ పరిస్థితిలో మార్పు కన్పించడం లేదు. ఆటోమేటిక్ మీటర్ల వల్ల సరఫరా నష్టాలను కొంతవరకైనా తగ్గించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

ఖర్చుతోనే అసలు సమస్య...!

ప్రస్తుతం సాధారణ మీటరు రూ.800-1200 ధరలో లభిస్తోంది. కొత్త నల్లా కనెక్షన్ తీసుకుంటే మీటరు తప్పనిసరి కావడంతో ఈ ఖర్చును నల్లాదారులే భరిస్తున్నారు. ఆటోమేటిక్ మీటరు పెట్టాలంటే భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారమే. ఒక్కో మీటర్ రూ.7,500 వరకు ఉంటుందని చెబుతున్నారు.

ఏఎంఆర్‌లతో ఇవీ ఉపయోగాలు

- కచ్చితమైన రీడింగ్ నమోదు అవుతుంది. ప్రస్తుతం రీడింగ్ తీసేందుకు ఇంటింటికి తిరగాలి. వందల సంఖ్యలో సిబ్బంది ఇందు కోసం పనిచేస్తున్నారు. ఏఎంఆర్ మీటర్లతో ఈ బాధ తప్పుతుంది.
- మీటర్‌లో చిప్ పెట్టడం వల్ల నేరుగా బోర్డు సర్వర్‌కే ఆటో మేటిక్‌గా రీడింగ్ వస్తుంది. నేరుగా వినియోగదారుల చరవాణికి సంక్షిప్త సందేశం రూపంలో పంపే వెసులుబాటు ఏర్పడుతుంది.
- ప్రస్తుతం నీటి వాడకానికి బిల్లుల చెల్లింపులకు అసలు పొంతన ఉండడం లేదు. ఏఎంఆర్‌తో వాడుకున్న నీటికి మాత్రమే బిల్లులు చెల్లించే వీలుంటుంది. సాధారణ మీటర్లలో కొన్నిసార్లు పైపు నుంచి వచ్చే నీటి ఒత్తిడికి అనుగుణంగా మీటరు తిరిగే పరిస్థితి ఉంటోంది. దీంతో నీళ్లు తక్కువ వచ్చినా ఎక్కువ బిల్లులు చెల్లిస్తున్నారు. ఏఎంఆర్ మీటర్లతో ఆ పరిస్థితి ఉండదు.
- సాధారణ మీటర్లను ట్యాంపరింగ్ చేసి బిల్లులు తక్కువ వచ్చేలా చేసేందుకు అవకాశం ఉంది. కొత్త మీటర్లలో ఇది సాధ్యం కాదు. ట్యాంపరింగ్ చేసిన వెంటనే సర్వర్‌కు సందేశం వెళుతుంది.







ఈ ఏడాది నగరం నుంచి హజ్ యాత్రకు వెళుతున్న తొలి బృందానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ నాంపల్లి హజ్ భవన్ వద్ద జెండా ఊపి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా యాత్రకు వెళుతున్న వారి బంధువులు అక్కడికి తరలివచ్చారు.

త్వరలో 30 కి.మీ.

(మొదటి పేజీ తరువాయి) మియాపూర్‌లో మెట్రో ఎక్కితే నాగోల్ వరకు చేరుకోవచ్చు. కాకపోతే అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్‌లో దిగి రైలు మారాల్సి ఉంటుంది. మెట్రో అనుకున్న సమయానికి ప్రారంభం కావాలంటే ప్రస్తుతం అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ కీలకం కావడంతో ఇక్కడ 24 గంటలూ 800 మంది కార్మికులు శ్రమిస్తున్నారు. పనులను మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి ఆదివారం ఇంజినీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎండీ వెంట ఎల్ అండ్‌టీ మెట్రో ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.పి.నాయుడు, చీఫ్ ఇంజినీర్ డీవీఎస్ రాజు, ఎస్ఈ విష్ణువర్ధన్‌రెడ్డి, జీఎం బి.ఎన్.రాజేశ్వర్, సీనియర్ ఇంజినీర్లు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

- ప్రయాణికులు ఒక కారిడార్ నుంచి మరొక కారిడార్‌లోకి మారడానికి అనువుగా విశాలమైన మెట్లు, స్కైవేస్ సౌకర్యాలు కల్పించాలని ఇంజినీర్లను ఆదేశించారు.
- నిరక్షరాస్యులు, శారీరక వైకల్యమున్న వారికీ అర్థమయ్యేలా సులభమైన సంకేతాలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.
- రోజుకు 30వేల మంది ప్రయాణికులు ఈ స్టేషన్‌ని ఉపయోగిస్తారని, వారికి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఖాళీ స్థలాలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, మెట్లు సిద్ధం చేయాలన్నారు.
- రహదారి మార్గంలో పాదచారుల బాటలు, బస్సులు, ఆటో, ఇతర వాహన మార్గాలను అనుసంధానించే విధంగా సర్వీస్ రోడ్డు, ఫీడర్ బస్సు సౌకర్యాలకు రూపకల్పన, సుందరీకరణ పనులకు ట్రాఫిక్ నిపుణుల సంప్రదించాలని నిర్దేశించారు.
- అమీర్‌పేట స్టేషన్‌కు ప్రయాణికులు చేరుకోవడానికి వీలుగా గ్రీన్‌ల్యాండ్స్, పంజాగుట్ట, యూసుఫ్‌గూడ, మైత్రివనం, ఎస్ఆర్‌నగర్ ప్రాంతాల నుంచి వాహనాల రాకపోకలకు వీలుగా కూడళ్లను అనుసంధానం చేయాలన్నారు.

నగరంలో ఈనాడు

- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో ఉదయం 8 గంటలకు హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి
- బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఉ.10కి మదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి
- నాంపల్లిలోని తెలుగు వర్సిటీ ఆడిటోరియంలో మ.2 గంటలకు 'డెబ్బై వసంతాల స్వేచ్ఛా భారతం'పై అపూర్వ కవి సమ్మేళనం
- బహదూర్‌పూర ఎక్స్ రోడ్డులోని సుధా కార్ల మ్యూజియంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేకంగా తయారు చేసిన 'నేషనల్ ఫ్లాగ్ కార్' ప్రదర్శన
- చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో సాయంత్రం 4 గంటలకు 'బాలగోకులం - శ్రీకృష్ణ వేషధారణ పోటీలు'
- సుల్తాన్‌బజార్‌లోని శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో సాయంత్రం 4.30కు చారిత్రక మహోద్యమం చంపారన్ సత్యాగ్రహం శత వార్షికోత్సవం సందర్భంగా పుస్తకావిష్కరణ
- మాదాపూర్‌లోని శిల్పారామంలో సాయంత్రం 5.30 గంటలకు కథక్, కూచిపూడి నాట్య ప్రదర్శన
- చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో సాయంత్రం 5.30 గంటలకు స్వాతంత్ర్య సంబురాలు
- హిమాయత్‌నగర్‌లోని తితిదే కళ్యాణ మండపంలో సాయంత్రం 5.30కు అన్నమాచార్య కీర్తనల ఆలాపన
- శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో సాయంత్రం 6 గంటలకు జయ జయ శంకర టీవీ ప్రథమ వార్షికోత్సవ వేడుక
- సికింద్రాబాద్‌లోని టివోలీ గార్డెన్స్‌లో సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు శ్రీకృష్ణ జయంత్యుత్సవాలు
- రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీ భవన్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సాయంత్రం 6.30కు స్వాతంత్ర్య సంబురాలు.

సంరక్షణం.. లోకక్షేమం ప్రణామం


రహదారి పక్కన ట్రీగార్డులు, దాతల పేర్లతో ఉన్న మొక్కలు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే

నగరంలో మనిషి ఆరోగ్యకరమైన ఊపిరి పీల్చుకోవాలంటే మొక్కలకు, చెట్లకు ఊపిరులూదాలి. మొక్కలను నాటాం.. పనైపోయింది.. అనుకోకుండా మొక్క నాటి.. వృక్షంగా ఎదిగేలా.. నీళ్లు పోసి.. పశువుల బారిన పడకుండా ట్రీగార్డును ఏర్పాటు చేసి.. ఇంట్లో పసిపిల్లల్లా బాధ్యతాయుతంగా సాకితే .. అప్పుడు నగరజీవికి ప్రాణాధారమవుతాయి. ఈ బాధ్యతలను సికింద్రాబాద్ కార్ఖానాలోని వెంకటరాంనగర్ కాలనీకి చెందిన ప్రభాకర్ తాళ్లూరి ఆధ్వర్యంలోని 'లోకక్షేమం ఫౌండేషన్' సంస్థ నిర్వర్తిస్తూ మన్ననలు అందుకుంటోంది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని భావించారాయన. స్నేహితులతో కలిసి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను శుభ్రపరిచారు... ఇంకుడు గుంతలను తవ్వించారు... మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షిస్తున్నారు. గత వైభవంగా ఉండే ఆహ్లాదకర, పర్యావరణహితమైన నగర వాతావారణాన్ని పునరుద్ధరించడమే లక్ష్యంగా సంస్థ సభ్యులు పనిచేస్తున్నారు. కుటుంబ పోషణకు ఆయన ప్రైవేటు సంస్థలో విధులు నిర్వర్తిస్తున్నారు. మరోవైపు 'లోకక్షేమం ఫౌండేషన్' ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలను చేపడుతున్నారు.

ఇంకుడుగుంతలు 70 ఏర్పాటు

తన స్నేహితులతో కలిసి 2015లో సికింద్రాబాద్‌లో లోకక్షేమం ఫౌండేషన్‌ను ప్రభాకర్ ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఓలిఫెంటా బ్రిడ్జి పరిసరాలతోపాటు నగరంలోని వివిధ ప్రధాన రహదారుల్లో అపరిశుభ్రంగా ఉండే పాదబాటలను శుభ్రపరిచేవారు. సంస్థ తరఫున జూపార్కు, పాత కమిషనరేట్ కార్యాలయం, గోషామహల్ పోలీస్ మైదానాలతోపాటు పోలీసు శాఖకు సంబంధించిన వివిధ కార్యాలయాలతోపాటు మారేడుపల్లి, కొంపల్లి, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో సుమారు 70 ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయించి ప్రముఖుల ప్రశంసలు పొందారు. అనంతరం సుచిత్ర చౌరస్తా సమీపంలోని గాయత్రినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 200 మొక్కలకు క్రమం తప్పకుండా నీరుపోస్తు వాటిని సంరక్షించారు. సుచిత్ర చౌరస్తా మొదలు కొంపల్లి వరకు 44వ నెంబరు జాతీయ


ప్రభాకర్


- మొక్కలకు నీళ్లు పోసి.. ట్రీగార్డులు బిగించి కాపాడుతున్న సంస్థ
- ఇంకుడుగుంతల ఏర్పాటు, స్వచ్ఛ పాదబాటల సేవానిరతి

రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన 500లకుపైగా మొక్కలను సంరక్షించే బాధ్యతను చేపట్టారు. ఈమేరకు 1,000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఓ వాటర్ ట్యాంకు వాహనం ద్వారా పేట్ బషీరాబాద్ ఠాణాలోని బోర్‌వెల్, గాయత్రినగర్ సమీపంలోని వాటర్ ప్లాంట్ల నుంచి నీరు తీసుకొని మొక్కలను సంరక్షిస్తున్నారు.

కంటోన్మెంట్ ప్రాంతంలోని గన్‌రాక్ ఎన్‌క్లేవ్, ఏడబ్ల్యూహెచ్‌వో ఏ, బీ, సీ సెక్టార్ కాలనీల్లో బోర్డు యంత్రాంగం 'హరితహారం' కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం 800 మొక్కలను ఏర్పాటు చేయించింది. ఫౌండేషన్ సంవత్సరంపాటు నీరందించింది. పలువురు పర్యావరణ ప్రేమికులు ఇందుకుగాను విరాళాలను అందించేందుకు ముందుకొచ్చారు. ఒక్క మొక్కను నాటి ట్రీగార్డును ఏర్పాటు చేసి, సంవత్సరంపాటు సదరు మొక్కకు నీరందించేందుకు రూ. 900 ఖర్చవుతుందని ప్రభాకర్ ద్వారా తెలుసుకుని, నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 100మందికి

ఆన్‌లైన్ విరాళం.. మొక్కలకు 'జియోట్యాగ్'

పైగా పౌరులు ఆన్‌లైన్ ద్వారా సంస్థకు విరాళాలను అందజేశారు. కంటోన్మెంట్‌లోని గన్‌రాక్ ఎన్‌క్లేవ్‌లోని అంతర్గత రహదారుల్లో రోడ్డుకు ఇరువైపులా 115 మొక్కలను వాటి చుట్టూరా ట్రీగార్డులను ఏర్పాటు చేయించి దాత పేరుతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయించారు. మొక్కకు సంబంధించిన స్థితిగతులను ఫొటోల రూపంలో ఎప్పటికప్పుడు ఆయా దాతలకు పంపిస్తున్నారు. దాతలు తమ మొక్కలను చూసుకునేందుకు చిరునామా ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేశారు. పూర్తి వివరాలను గూగుల్‌లో అందుబాటులో ఉన్న 'జియో ట్యాగ్'కు అనుసంధానం చేశారు. దీనిద్వారా దాతలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి మొక్కల వద్దకు చేరుకోవచ్చని ఆయన చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల దాత అందించిన విరాళంతో ఏర్పాటు చేసిన మొక్క చనిపోతే తిరిగి వారివద్ద నుంచి డబ్బులను తీసుకోకుండానే ఆ స్థానంలో సంస్థ తరఫున మరో మొక్కను ఏర్పాటు చేసి దాన్ని సంరక్షిస్తున్నట్లు ఆయన వివరించారు.


మాట్లాడుతున్న శేఖర్ కమ్ముల

అమ్మాయిలకు ఉన్నత స్థానం

– దర్శకుడు శేఖర్ కమ్ముల

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: 'నా దృష్టిలో అమ్మాయిలు అంటే ఉన్నత స్థానం ఉంటుంద'ని ప్రముఖ సినీ దర్శకులు శేఖర్ కమ్ముల అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని హరిహరకళాభవన్‌లో కృషి స్వచ్ఛంద సంస్థ 12వ వార్షికోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించేది శ్రద్ధగా ఆలకిస్తూ ప్రతి విద్యార్థి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. తాను ఫిదా సినిమాలో కథానాయిక ఓ సందర్భంలో 'నేను ఓ కొడుకు లెక్క..' అని చెప్పిన డైలాగ్ వాడకుండా ఉంటే బాగుండేదని ఓ ఉపాధ్యాయుని తన దృష్టికి తెచ్చారన్నారు. తనకు మగ పిల్లలు, ఆడపిల్లలనే తేడా ఎక్కడా లేదని ఆడపిల్లలంటేనే ఎక్కువ ఇష్టమని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బ్యాక్ టు స్కూల్ కార్యక్రమంలో భాగంగా సంస్థకు చెందిన ప్రతినిధులు గ్రామీణ ప్రాంతంలో బడి మానేసిన పిల్లలు, కొత్తగా పాఠశాలల్లో చేరిన పిల్లకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులకు గురు సమారిటన్, ఛాంపియన్‌షిప్ ఆవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో సెన్సార్ బోర్డు సభ్యులు శ్రీనివాసులు, టీడీఎఫ్ యూఎస్ఏ అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపైన కనిపించిన ప్రతీది తిని తిప్పలు పెడుతుందని ఈ అల్లరి మేకకు యజమాని ప్లాస్టిక్ బుట్టతో ముకుతాడు వేశాడు. కేశవగిరిలోని బార్కస్ రోడ్డులో ఆదివారం సాయంత్రం ఈ దృశ్యం పలువురిని ఆకర్షించింది. – న్యూస్‌టుడే, కేశవగిరి

మహా మార్పు!

అనుమతుల తిప్పలు తప్పాయ్ ● తెలంగాణ ఎక్స్‌లెన్స్ పురస్కారానికి ఎంపిక

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ)లో మహా 'మార్పు'. అనుమతుల తిప్పలు తప్పాయ్. కార్యాలయాల చుట్టు చెప్పులరిగేలా తిరగాల్సిన పని లేదు. అడిగినంత మాముళ్లు సమర్పించుకొని జేబులు గుల్ల చేసుకోనక్కర్లేదు. కూర్చున్న చోటు నుంచే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ధ్రువీకరణ పత్రాలను పొందొచ్చు. ఇది నిజం. డెవలెప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం(డీపీఎంఎస్) ప్రజల కష్టాలకు చెక్ పెట్టింది.. రాష్ట్ర ప్రభుత్వంచే శభాష్ అనిపించుకుంది. ఈ ఏడాది తెలంగాణ ఎక్స్‌లెన్స్(టెక్స్) పురస్కారానికి ఎంపికైంది.

ఒకప్పుడు..! హెచ్ఎండీఏ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో లేఅవుట్లను అభివృద్ధి చేయాలన్నా.. 12 మీటర్ల ఎత్తుకు మించి భవనాలు నిర్మించాలన్నా కచ్చితంగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. వీటితోపాటు భూ వినియోగ మార్పిడి, పెట్రోల్ బంకుల ఏర్పాటు, ఆక్యుపెన్సీ తదితర ధ్రువపత్రాల కోసం వందల కొద్దీ దరఖాస్తులు వస్తుంటాయి. ఇదే హెచ్ఎండీఏకు ప్రధాన ఆదాయ వనరు. వీటన్నింటిని నిబంధనల ప్రకారం 30 రోజుల్లో పరిష్కరించాలి. పర్యవేక్షణ లేమిని ఆసరాగా చేసుకొని సంబంధిత అధికారులు రెచ్చిపోయేవారు. దరఖాస్తుదారుల నుంచి అందినకాడికి దండుకునేవారు. అనుమతుల కోసం వెళ్తే జేబులు గుల్ల కావడం ఖాయమన్న భావన నెలకొంది. అక్రమ నిర్మాణాలు, లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయిన హెచ్ఎండీఏకు ఆదాయం తగ్గిపోయింది.

ఇప్పుడు..! ప్రధాన ఆదాయ వనరు అనుమతుల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లుగా హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు గుర్తించారు. ప్రజలకు భరోసా కల్పించేలా ఏం చేస్తే బాగుంటుందనే అంశంపై కసరత్తు చేశారు. చివరకూ మాన్యువల్‌గా కాకుండా ఆన్‌లైన్‌లోనే అనుమతులను జారీ చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు నయా విధానం డీపీఎంఎస్‌కు శ్రీకారం చుట్టారు. ఇంటి దగ్గరే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి.. నిర్ణీత రుసుం చెల్లిస్తే సరి. సరాసరి ఆ దరఖాస్తు సంబంధిత అధికారి వద్దకు వెళ్తుంది. అంతా సక్రమమే అనుకుంటే అనుమతులు ఇచ్చేస్తారు. ఆ సమాచారం దరఖాస్తుదారుడికి చేరవేస్తారు. అనుమతి పత్రాలను ఆన్‌లైన్‌లోనే ప్రింట్ అవుట్ తీసుకోవచ్చు. ఒకవేళ ఏమైనా పత్రాలు అవసరమైతే వాటిని అందజేయాల్సిందిగా అధికారులు సూచిస్తారు. పది రోజుల్లోపే అనుమతులను జారీ చేసేస్తున్నారు.

అంశాలు	వచ్చిన దరఖాస్తులు	అనుమతి ఇచ్చినవి
భవన నిర్మాణాలు	681	340
భూ వినియోగ మార్పిడి	104	32
లేఅవుట్లు	194	103
గేటెడ్ కమ్యూనిటీ	19	05
ఎన్‌వోసీ(పెట్రోల్ పంపులు)	18	08
ఆక్యుపెన్సీ సర్టిఫికేట్	05	02

(గమనిక: వివరాలు ఈ నెల 13 వరకు)

ఆ అవకాశం లేదు..! డీపీఎంఎస్‌తో ఇంకో అంశమేమిటంటే.. పదే పదే అవి లేవు.. ఇవి లేవంటూ తిప్పలు పెట్టే అవకాశం లేదు. ప్లానింగ్ అధికారికి ఒక్కసారి మాత్రమే కొర్రీ పెట్టొచ్చు. రెండోసారి నేరుగా ప్లానింగ్ డైరెక్టర్‌కు వెళ్లిపోతుంది. అక్కడ కూడా దరఖాస్తు పరిష్కారం కాకపోతే నేరుగా కమిషనరే పరిశీలిస్తారు. ఇదీ కాకుండా తమ దరఖాస్తు ఏ దశలో ఉందో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. ఎందుకు తిరస్కరించారో కూడా సవివరంగా పేర్కొంటారు. ఎవరైనా పరిశీలించుకోవచ్చు. కమిషనర్ చిరంజీవులు ఆరా తీస్తున్నారు. జాప్యం చేస్తున్న సిబ్బందిపై దృష్టి పెడుతున్నారు. నయా విధానంతో హెచ్ఎండీఏ అంటే ప్రజల్లో భరోసా పెరిగిందనే చెప్పాలి. ఇన్నోవేషన్ విభాగంలో రాష్ట్ర ప్రభుత్వం డీపీఎంఎస్‌ను ఈ ఏడాది తెలంగాణ ఎక్స్‌లెన్స్ పురస్కారానికి ఎంపిక చేసింది. ఆగస్టు 15న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ అవార్డును కమిషనర్ చిరంజీవులు స్వీకరించనున్నారు.

శంషాబాద్ మార్కెట్‌లో కూరగాయల ధరలు

శంషాబాద్: శంషాబాద్ మార్కెట్‌లో ఆదివారం నాటి కూరగాయల ధరలు కిలో.. టమాట 45, ఆలుగడ్డ 25, బెండకాయ 40, దొండకాయ 30, వంకాయ 40, చిక్కుడుగాయ 45, గోకరకాయ 30, బీర్నీసు 35, దోసకాయ 30, కాకరకాయ 40, సొరకాయ 25, పొట్లకాయ 20, క్యారెట్ 30, కందగడ్డ 30, పచ్చిమిర్చి 45.

కొత్త వెలుగులు

- శరవేగంగా ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు
- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో 90 శాతం పూర్తి
- దీపావళి నాటికి పనుల పూర్తి అనుమానమే..?



డైరీఫాం - హిమాయత్‌సాగర్ దారిలో ఏర్పాటు చేసిన వీధిలైట్లను పరిశీలిస్తున్న అధికారులు



డైరీఫాం రోడ్డులో ఎల్ఈడీ బల్బుల వెలుగులు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే

ఎట్టకేలకు రహదారుల్లో ఎల్ఈడీ వెలుగులు విరజిమ్ముతున్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్లోని ప్రధాన రహదారుల్లో ప్రస్తుతం ఎల్ఈడీ బల్బులను అమర్చడంలో అధికారులు హడావిడిగా ఉన్నారు. సర్కిల్ పరిధిలో మొత్తం 32 వేల వరకు వీధిదీపాలు ఉన్నాయి. వీటన్నింటిని మార్చేసి ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. దక్షిణమండలం జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ కోటేశ్వర్‌రావు నేతృత్వంలో పనులు వేగంగా సాగుతున్నాయి. రాజేంద్రనగర్, అత్తాపూర్, సులేమాన్‌నగర్, శాస్త్రీపురం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో అన్నిచోట్ల వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తొలివిడతగా సర్కిల్లో ప్రధాన రహదారులను ఎంపిక చేశారు. ఆరాంఘర్ నుంచి గగన్‌పహాడ్, ఆరాంఘర్-దుర్గానగర్, దుర్గానగర్-బండ్లగూడ, డైరీఫాం-హిమాయత్‌సాగర్, ఆరాంఘర్-మీరాలం ట్యాంకు వరకు గల ప్రధాన రహదారుల్లో ప్రస్తుతం ఎల్ఈడీ బల్బులను పూర్తిగా అమర్చారు. సర్కిల్లోనే అత్యధికంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఎల్ఈడీ బల్బులను అమర్చినట్లు అధికారులు చెబుతున్నారు. డివిజన్ పరిధిలో సుమారు 6వేల దీపాలు ఉన్నాయి. ఇందులో ఇప్పటికే 5400 ఎల్ఈడీ బల్బులు అమర్చినట్లు అధికారులు వివరించారు. దాదాపు 90శాతం పనులు ఈ డివిజన్‌లో పూర్తయ్యాయని తెలిపారు. వందశాతం పనులు పూర్తి చేసి మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఆలోచిస్తున్నట్లు సమాచారం. దీంతో పనులు శరవేగంగా పూర్తి చేయిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇక అత్తాపూర్, సులేమాన్‌నగర్, శాస్త్రీపురం, రాజేంద్రనగర్‌లలో ఒక్కో డివిజన్‌లో 400 లోపే బల్బులు అమర్చారు.

మునుపటి కంటే ఎక్కువ వెలుగులు..

సర్కిల్లో ప్రధాన రహదారులు గతం కంటే ఎక్కువ వెలుగుతో కొత్త శోభను సంతరించుకున్నాయి. మాములు బల్బుల కంటే ఎల్ఈడీ బల్బులు వెలుతురు అధికంగా ఇవ్వడంతో పాటు తక్కువ విద్యుత్తు వినియోగం ఉంటుందని అధికారులు అంటున్నారు. మరోవైపు సాధారణ బల్బులను అమర్చిన వారం పదిరోజులకే పాడైపోతుంటాయి. ఎల్ఈడీ బల్బులతో ఆ బాధ తప్పుతుందని ఎలక్ట్రికల్ డీఈ కోటేశ్వర్‌రావు తెలిపారు. ఒక్కో బల్బు సంవత్సరాల తరబడి పనిచేస్తుందని ఆయన వివరించారు. దీంతో బల్బులు తరచూ మార్చే అవకాశం ఉండదంటున్నారు. సర్కిల్ పరిధిలో మొత్తం 32 వేల విద్యుత్ దీపాలకుగాను తొలివిడతలో 11 వేల ఎల్ఈడీ బల్బులు సర్కిల్‌కు మంజూరయ్యాయి. ఇందులో సుమారు 6500 ఎల్ఈడీ బల్బులను అమర్చినట్లు చెప్పారు. మిగితా చోట్ల త్వరగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు అంటున్నారు.

త్వరగా పూర్తిచేస్తాం:

కోటేశ్వర్‌రావు, డీఈ, దక్షిణమండలం ఎలక్ట్రికల్ విభాగం

ఎల్ఈడీ బల్బులను త్వరగా ఏర్పాటు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని సర్కిల్ డీఈ కోటేశ్వర్‌రావు అన్నారు. దక్షిణ మండలం పరిధిలో చాలా వరకు పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. రాజేంద్రనగర్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న బల్బులను సాధ్యమైనంత త్వరగా అమర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రెండో విడతలో వచ్చే బల్బులను ఏర్పాటు చేసి దీపావళి నాటికి పూర్తిస్థాయిలో ఎల్ఈడీ దీపాలు అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

పండుగ నాటికి పూర్తిస్థాయిలో ఏర్పాటయ్యేనా?

సర్కిల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు దీపావళి పండుగలోగా పూర్తిచేయాలని అధికారులు నిర్ణయించారు. కానీ ప్రస్తుతం మంజూరైన బల్బులు 11వేలు మాత్రమే ఉన్నాయి. వీటిని అమర్చడంతో ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టు ముగుస్తుంది. అయితే కొత్త కాంట్రాక్టు వస్తేనే మళ్లీ సర్కిల్‌కు కొత్తగా ఎల్ఈడీ బల్బులు వచ్చే అవకాశం ఉందని ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన ఓ అధికారి తెలిపారు. కొత్త కాంట్రాక్టు ఎప్పుడు పూర్తిచేసి మిగిలిన బల్బులు ఎప్పుడు మంజూరు చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు తొందరగా కాంట్రాక్టు పూర్తిచేసి వెంటనే బల్బులు మంజూరు చేస్తే అన్నకున్నట్లు దీపావళి నాటికి వందశాతం ఎల్ఈడీ బల్బులను అమర్చడంలో విజయవంతం అవుతారు. కాంట్రాక్టులో ఆసల్యమైతే మాత్రం జాప్యం జరిగే అవకాశం ఉంది. మరోవైపు ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేసే వరకు సాధారణ బల్బులు చెడిపోయినా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం చాలా బస్తీలలో వీధిలైట్లు మరమ్మతులకు గురై అంధకారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేసే వరకు చీకట్లోనే ఉండాలా? అని ఆయా బస్తీల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

కాలనీల్లోని సమస్యలు పరిష్కరించండి



మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మణికొండ, న్యూస్‌టుడే: పంచవటిసాయిలక్ష్మికాలనీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని రాష్ట్ర మంత్రి హరీష్‌రావును కాలనీవాసులు కోరారు. ఆదివారం కాలనీలో రామాలయం శంకుస్థాపనకు విచ్చేసిన ఆయనను కలిసి కాలనీవాసులు విజ్ఞప్తులు అందజేశారు. కాలనీకి ఆనుకొని చెత్తడంపింగ్ చేయడంతో నిత్యం దుర్వాసన వెదజల్లుతోందని మహిళలు మంత్రి దృష్టికి తెచ్చారు. కాలనీలోని పలు అంతర్గత రహదార్లలో సిమెంట్ రోడ్డు వేయాలని కోరారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల గ్రామాల తాగునీటి సరఫరా కోసం చేపట్టిన పట్టణ భగీరథ కార్యక్రమంలో పంచవటికాలనీని చేర్చి. . నీటి కనెక్షన్లపై జలమండలి అభివృద్ధి రుసుం మినహాయించాలని కాలనీవాసులు కోరారు. కాలనీలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. సోమవారం జిల్లా పంచాయతీ అధికారి కాలనీలో పర్యటిస్తారని తెలిపారు. శివారు గ్రామాలను మహానగరపాలక సంస్థ పరిధిలో చేర్చడంతోనే సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని మంత్రి హరీష్‌రావు వెల్లడించారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి



కార్డులు అందజేస్తున్న అడికె రాజు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మజ్దూర్‌మోర్చా జాయింట్ కన్వీనర్ అడికెరాజు అన్నారు. ఆదివారం బుద్వేల్ రైల్వేస్టేషన్, హైదర్‌గూడ బస్తీలలో పలువురు భవన నిర్మాణ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అడికెరాజు మాట్లాడుతూ... ప్రతి కార్మికుడు గుర్తింపు కార్డు తీసుకోవాలని అన్నారు. కార్డు పొందిన ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా వర్తిస్తుందని వివరించారు. మోదీ ప్రభుత్వం వెనకబడిన వర్గాలు, కార్మికులు, మహిళలు తదితర వర్గాలకోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. మజ్దూర్‌మోర్చా నియోజకవర్గం కన్వీనర్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు మట్కా బుకీల అరెస్టు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మట్కా ఆటకు సంబంధించి ఆటగాళ్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న నలుగురు బుకీలను ఎస్‌వోటీ పోలీసులు పట్టుకొని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు అప్పగించారు. ముస్తఫానగర్ దగ్గర గల వివిధ కాలనీలలో ఆటగాళ్ల నుంచి వీరు డబ్బులు వసూలు చేసి బుకీలకు చేరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముస్తఫానగర్‌కు చెందిన అబ్దుల్ ఇర్ఫాన్, జైపాల్‌సింగ్ మంగళ్‌హట్‌కు చెందిన మహిపాల్‌సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7660 నగదు, మట్కా ఆటకు సంబంధించి స్లిప్‌లు, నోట్ పుస్తకంతో పాటు నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గోకులంలో చిన్నారుల సందడి



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

మణికొండ: కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పుప్పాలగూడ లాలామ్మగార్డెన్‌లోని బచ్‌పన్ పాఠశాలలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో చిన్నారులు గోపికలు.. శ్రీకృష్ణుడి వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నార్సింగి: మంచిరేవులలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ పూజారి నర్సింహాచార్యులు తెలిపారు. సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. సాయంత్రం 7గం.లకు ఊంజల్ సేవ, రా.8గం.లకు ఉట్లు కొట్టే కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా కిస్మత్‌పూర్‌లోని శ్రీ కృష్ణ ఆలయంలోనూ, వివిధ గ్రామాల్లోనూ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

మణికొండ: మణికొండలోని శివాలయంలో సోమవారం సాయంత్రం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో చిన్నారుల శ్రీకృష్ణ వేషధారణ, ఉట్టికొట్టడం తదితర కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు తమ చిన్నారులను శ్రీకృష్ణుడి వేషధారణతో ఆలయానికి తీసుకురావాలని కోరారు.

నవజ్యోతి యువజన సంఘం కార్యవర్గం

మణికొండ, న్యూస్‌టుడే: మణికొండ గ్రామ నవజ్యోతి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం శివాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. మాజీ సర్పంచి యాలాల నరేష్, సాయిరెడ్డి, లక్ష్మణ్, రవి పాల్గొన్న ఈ సమావేశంలో కార్యవర్గాన్ని వెల్లడించారు. సంఘం అధ్యక్షుడిగా బి.రవికాంత్‌రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షుడిగా ఎం.రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్, లక్ష్మణ్, రవి, ప్రధాన కార్యదర్శిగా కె. మధుసూధన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా భరత్‌కుమార్, కార్యనిర్వహక కార్యదర్శులుగా హరికృష్ణారెడ్డి, కమలాకర్‌రెడ్డి, క్రీడా కార్యదర్శులుగా సురేష్, సునీల్‌రెడ్డి, కోశాధికారిగా పురేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్, గదుల నిర్వహణ బాధ్యులుగా అరవింద్, కిరణ్, కార్యవర్గ సభ్యులుగా సునీల్‌కుమార్, శ్రీకాంత్, కాంత్రికుమార్, మల్లేష్, అరవింద్ తదితరులు ఉన్నారు. నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడాపోటీలు, గణేష్ ఉత్సవాలు, దసరా ఉత్సవాల నిర్వహించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

రాజేంద్రనగర్

శివపురి కాలనీ సంఘం ఎన్నిక

మణికొండ: మణికొండ శివపురికాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీవాసులు ప్రకటించారు. కాలనీ అధ్యక్షుడిగా అశోక్, ఉపాధ్యక్షులుగా దేవరాజ్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, సంయుక్త కార్యదర్శులుగా సి. శ్రీశైలం, కరణ్, కోశాధికారిగా రమణబాబు, గిరి, కార్యవర్గ సభ్యులుగా రత్నన్, హనుమంత్, మల్లేష్‌యాదవ్, శ్రీకాంత్, యాదవరావు, రాజు, తదితరులున్నారు.

ప్రాణాలు పోయినా చలించరా..?

- ప్రమాదాలకు నిలయంగా హిమాయత్‌సాగర్ రోడ్డు
- రెండు వరుసలుగా విస్తరించాలని స్థానికుల మొర
- మండలి ఛైర్మన్ చెప్పినా పట్టించుకోని దుస్థితి

నార్సింగి, న్యూస్‌టుడే: బండ్లగూడ ఆరెమైసమ్మ చౌరస్తా నుంచి హిమాయత్‌సాగర్ గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. దాదాపు రెండున్నర కిలోమీటర్ల పొడవున్న ఈ రోడ్డు కేవలం 12 అడుగుల వెడల్పు మాత్రమే ఉంది. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఈ రోడ్డు ప్రస్తుత ట్రాఫిక్ రద్దీకి ఎంత మాత్రం చాలని పరిస్థితి ఏర్పడింది. రోడ్లు, భవనాల శాఖ ఆధీనంలో ఉన్న ఈ రోడ్డు నిర్వహణ కూడా అధ్వానంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ రోడ్డుపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ రోడ్డు ప్రధానంగా సంధ్యానగర్, అభ్యుదయనగర్, డాన్‌బాస్కోనగర్, మైకేల్ కాలనీ, ఎక్సైజ్ అకాడమీ, ఇంజినీరింగ్ కాలేజీ, హిమాయత్‌సాగర్ గ్రామాలతో పాటు ఇటీవల కొత్తగా ఏర్పడిన ప్రిస్టేజ్, లేక్ నమః, హిమాయత్‌సాగర్ బలహీన వర్గాల కాలనీ వంటి కొత్త కాలనీలకు అనుసంధానంగా మారింది. ఔటర్ సర్వీసు రోడ్డుకు అనుసంధాన దారిగా ఉండడంతో మరింత ట్రాఫిక్ పెరిగింది. ముఖ్యంగా రాత్రివేళ ఈ దారిలో ప్రయాణించడం ప్రమాదకరమేనని ఆయా కాలనీల ప్రజలు పేర్కొంటున్నారు. సాధారణంగా ఒక బస్సు, టిప్పరు ఎదురెదురుగా వచ్చాయంటే డ్రైవర్లకు తలనొప్పిగా మారుతుంది. అదే సమయంలో పక్క నుంచి వెళ్లే ద్విచక్ర వాహనాల వారు తీవ్ర భయాందోళనకు గురవుతుంటారు. రోడ్డు మరమ్మతులు చేసే సమయంలో బీటీ వేసి గుత్తేదారు చేతులు దులిపేసుకుంటారని, రోడ్డుకు ఇరువైపులా మట్టివేసి సైడ్‌బూమ్స్ బలోపేతం చేయడం లేదని స్థానికులు పేరొంటున్నారు. దీంతో ఎదురుగా వచ్చే వాహనానికి దారిచ్చేందుకు కిందికి దిగే వాహనం తిరిగి రోడ్డుపైకి ఎక్కేందుకు ఇబ్బందిగా ఉంటోందని ఈ దారిలో ప్రయాణించే డ్రైవర్లు పేర్కొంటున్నారు. శనివారం ఈ రోడ్డులో వేగంగా వచ్చిన కారు రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టిన సంఘటనలో ఓ ఎస్ఐ, ట్రైనీ మహిళా కానిస్టేబుల్ మృతి చెందిన విషయం తెలిసిందే. నిత్యం ఈ దారిలో చిన్న చిన్న ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని స్థానికులు పేర్కొంటున్నారు.



శనివారం హిమాయత్ సాగర్ వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఎస్సై



ఆరెమైసమ్మ- హిమాయత్‌సాగర్ రోడ్డు

స్వామిగౌడ్ చెప్పినా..

తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ఈ రోడ్డును రెండు వరుసలుగా మార్చాలని స్థానిక ప్రజలు చాలాకాలంగా కోరుతున్నారు. 12 అడుగుల రోడ్డు, ఆ రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఏర్పడటంతో ఈ దారిలో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడిందని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విషయమై గతేడాది హిమాయత్‌సాగర్ గ్రామంలో లేక్ పోలీసు స్టేషన్ ప్రారంభోత్సవానికి వచ్చిన కలెక్టర్ రఘునందన్‌రావును మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ స్వయంగా తీసుకువెళ్లి రోడ్డు సమస్యను చూపించారు. అయినప్పటికీ అధికారుల్లో కదలిక లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు విస్తరణకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు :

–డీఈ యాదయ్య

ఆరెమైసమ్మ నుంచి హిమాయత్ సాగర్ వరకు ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డును రెండు వరుసలుగా మార్చడానికి రూ. 5 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించామని ఆర్అండ్‌బీ డీఈ యాదయ్య తెలిపారు. త్వరలో మంజూరవుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు.

గుంతల రోడ్లపై వరద నీరు



మణికొండ- ఓయూకాలనీ ప్రధాన రహదారిలో నిలిచిన వర్షపు నీరు

మణికొండ, న్యూస్‌టుడే: అధ్వానంగా మారిన రహదార్లపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. మణికొండ మర్రిచెట్టు కూడలి నుంచి ఓయూ కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో.. పలుచోట్ల భారీ గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో చేరిన వరదనీరు ప్రమాదాలకు కారణమవుతుంది. శివాలయం, హరివిల్లు, పంచవటికాలనీ మలుపు వద్ద ఈ గుంతలు మరింత ప్రమాదకరంగా మారాయి. రద్దీగా మారిన ఈ రహదారిని విస్తరించకపోగా.. మరమ్మతులు సైతం చేపట్టకపోవడంతో కాలనీలవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గ్రామంలోని మరో ప్రధాన రహదారి పందెన్‌వాగు వద్ద రోడ్డు పనులు చేపడతుండడంతో ప్రత్యామ్నాయ రహదారి లేక వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. ఓయూకాలనీ నుంచి హుడా కాలనీ వచ్చే రహదారి సైతం అధ్వానంగా మారడంతో మణికొండ క్వాటర్స్, శివాజీనగర్ వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధ్వానంగా మారిన రహదార్లల్ల కనీస మరమ్మతులు చేపట్టాలని కాలనీలవాసులు కోరుతున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

నార్సింగి: 11కె.వీ. పెద్ద మంగళారం, మిలటరీ-2 ఫీడర్లలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల కారణంగా సోమవారం ఉ.8గం.ల నుంచి మ.12గం.ల వరకు ఈ దిగువ తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ విభాగం ఏఈ తిరుపతయ్యగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతరాయం ఏర్పడే ప్రాంతాలు.. సాయిరాంనగర్, విశాల్‌నగర్, సన్‌సిటీ, పి.అండ్‌టీ కాలనీ, హైదర్ ఎన్‌క్లేవ్, మధుపార్క్, బి-బ్లాక్, రాధారియల్టర్స్, రిచ్‌మండ్ విల్లాస్, కపిలానగర్, భాగ్యనగర్, సన్‌సిటీ, సాయిహర్ష కాలనీ, సౌభాగ్యనగర్, హైదర్షాకోట్, మాధవీనగర్, గంధంగూడ, కృష్ణారెడ్డి కాలనీ, బైరాగిగూడ, కె.కె. నగర్-2.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



కాచారంలో జరిగిన సదస్సులో దస్త్రాలు పరిశీలిసున్న తహసీల్దార్ సురేష్‌కుమార్

శంషాబాద్ గ్రామీణ: భూ దస్త్రాల ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శంషాబాద్ తహసీల్దార్ జి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నర్కుడ, చౌదరిగూడ, మల్కారం, కాచారం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కాచారం సర్పంచి ఎం.మంజులబిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో తహసీల్దార్ మాట్లాడుతూ..రైతులకు భూముల సమస్యలు ఉంటే సదస్సుల దృష్టికి తేవాలన్నారు. ఇప్పటి వరకు మండల పరిధిలో తప్పులు లేకుండా రెవెన్యూ దస్త్రాల ప్రక్షాళన పనులను 92శాతం పూర్తి చేసినట్లు వివరించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను మ్యుటేషన్ చేసుకోవాలన్నారు. చనిపోయిన పట్టాదారుల వారసులు దస్త్రాల్లో పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ సదస్సుల్లో సర్పంచులు ఎస్.విజయలక్ష్మీసిద్దులు, బిక్షపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన





రామాలయ నిర్మాణ పూజల్లో పాల్గొన్నమంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్, గాంధీ తదితరులు

మణికొండ, న్యూస్‌టుడే: మణికొండ గ్రామ పరిధిలోని పంచవటి సాయిలక్ష్మికాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన పూజలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం జరిగిన నవగ్రహ పూజల్లో స్థలం దాత నార్నె సుబ్బాయమ్మ, అప్పారావు దంపతులు పాల్గొని గణపతి, వాస్తు, సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు, జడ్పీ అధ్యక్షురాలు పట్నం సునీతరెడ్డి, ఎమ్మెల్యేలు టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, చింతల రాంచంద్రారెడ్డి, ఎంపీపీ తలారి మల్లేష్, సర్పంచి కె.నరేందర్‌రెడ్డి, కార్పొరేటర్ సాయిబాబా పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో కాలనీవాసులు కుటుంబ సమేతంగా తరలివచ్చిన సీతారామలక్ష్మణ ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించారు. భూమిపూజ అనంతరం జరిగిన ప్రసాద వితరణ కార్యక్రమంలో కాలనీవాసులతో ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, రామాలయం ట్రస్ట్ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ధూళిపాళ్ల సీతారామ్, అధ్యక్షుడు లక్ష్మినారాయణ, రామస్వామి, భీమ్‌రెడ్డి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ పూజలు నేడు

రాజేంద్రనగర్: శ్రావణమాసంలో ఆఖరు సోమవారం సందర్భంగా అత్తాపూర్ రాంబాగ్‌లోని చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాజం సభ్యులు తెలిపారు. ఉదయం రుద్రభిషేకం, శ్రీ గణపతిరుద్రహోమం, అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏటా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారని ప్రణవభక్త సమాజం అధ్యక్షులు నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

భాజపా కార్యకర్తల సమావేశం నేడు

శంషాబాద్: శంషాబాద్ మండల భాజపా కార్యకర్తల సమావేశం సోమవారం స్థానిక బేగం ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు మండల భాజపా అధ్యక్షులు చిటికెల వెంకటయ్య తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొనాలన్నారు. పార్టీ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందన్నారు.

EENADU CLASSIFIEDS

THE ఈ WAY CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIE

CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

AUTOMOTIVE

New Cyber Car's మేళా 3 రోజులు మాత్రమే. 500 లకు పైగా అన్ని రకముల పెట్రోల్ & డీజిల్ కార్లు మారుతి, హుందాయ్, టయోట, టాటా, నిస్సాన్ వోక్స్‌వ్యాగన్ లేటెస్ట్ & ఓల్డ్ వర్షన్స్ కార్ ఎక్ఛ్సేంజ్ ఆఫర్ కలదు. స్పాట్ ఫైనాన్స్ Upto 90% నాగోల్ అల్కాపురి X రోడ్ Opp: హోటల్ స్వాగత్ గ్రాండ్ ✆ 7032087771/ 9100900178/ 9100900166

BUSINESS SERVICES

PACKERS & MOVERS

SAILAXMI PACKERS & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

HOME NEEDS

PEST CONTROL

Golden Pest Control Termit TRMT- 2B/R 2,000/- 3B/R- 2,500/- 10Yrs Guarantee. Cockroach Bite TRMT. Ph: 9618034224/ 9676211260

తేజశ్రీ పెస్ట్‌కంట్రోల్ చెదలు, ఉడ్‌బోరర్ నివారణ 10 సం॥ గ్యారంటీ బొద్దింకలకు జెల్ ట్రీట్‌మెంట్ ఏ వస్తువు కదపనక్కర్లేదు. Rs. 1000/- ★ దేప ఈశ్వర్‌రెడ్డి ✆ 8106000303

REAL ESTATE

FLAT FOR SALE

Luxury Flats Fully Finished 2, 3 B/R Flats for Sale in High Secured Luxury Gated Community @ Kanuru, Vijayawada. ✆ 98852 88853.

PLOT FOR SALE

Bhongiri HMDA Open Plots Near Rachakonda Commissionarate Highway Facing 60% Bank Loan Free Registration ✆ 8074596105

JOBS

ప్రముఖ Pvt Ltd కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు MBA, B.Tech & డిగ్రీ అర్హత గలవారు కావలెను. జీ: 12,000/- మొబైల్ & పెట్రోబిల్ + ఇన్సెంటివ్స్ ✆ 9121647479.

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 348/- చిల్లర ధర రూ॥ 4.10 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 61/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

AUTOMOTIVE

We Purchase used Cars @ Your Doorstep, Spot Cash more than market price Free Immd Transfer. 9550892044/ 7673903901

AUTO FINANCE

New & Used Car Loans Upto 90% Funding Spot Approval Simple Documention from MNC & Nationalised Banks ✆ 7842478428

BUSINESS SERVICES

BUSINESS OFFER

C&F Agents, Franchisees Opportunity in Hyd for Ladies wear & Accessories MKTG Support given ✆ 9515527603

Good News for Internet users learn Affiliate & Youtube earn 30K (pm) www.w3cashflow.com ✆ 8374601125, 9966322278.

Work from Home 2 Hours a Day Worlds Best Business Opportunity, Weekly Income, Govt Recognised, All are welcome ✆ 8008327327/ 9393121818

A well established education group with multiple revenue streams all over Telangana, AP is inviting franchises for Maths & Science Foundation Course (for Classes 6 to 10) ✆ 8008882414, Email: matrusrigroup@gmail.com.

ప్లాస్టిక్ హైడ్రాలిక్ & ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు. నెలకు అత్యధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. RJ ఎంటర్‌ప్రైజెస్, ✆ 82978 57211.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 95810 56713.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 97039 43094.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 77308 39945.

WANTED

వెయ్యి గ॥ల స్థలం పెడ్స్‌తో ప్రింటింగ్ ప్రెస్‌కు కావలెను & స్థలంతో వెబ్ ఆఫ్ సెట్ ఉన్న ప్రింటింగ్ ప్రెస్ కొనబడును. ✆ 9848152031.

BUILDING & CONSTRUCTION

We Undertake All Types of Building Construction Works with Materials we also Provide GHMC Approvals. VS Engineers ✆ 9848486639

BOREWELLS

Srisujala Borewells: 6 1/2, 2000 Ft, 4 1/2, 600 Ft Drilling, Flushing & Rebore with Latest Technology ✆ 9948318666/ 9948329666

EDUCATION

Lecturers Training for JEE-Mains, NEET IIT-Foundation: facultyfactory. Balaram: 9885526890, facultypoint@gmail.com

HEALTH CARE

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలకల దివ్య ఔషధం నరాలకు శక్తి కలిగించి ధృడత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడిన వారు సైతం. 9989274075/9030102200.

INDUSTRY

MACHINERY FOR SALE

పేపర్‌ప్లేట్ మెషిన్స్ అమ్మకమునకు కలవు. నెలకు 15 వేలు నుండి 20 వేలు వరకు సంపాదించుకోవచ్చు. సంప్ర॥ 9299457279

PERSONAL INT. COURSES

MUSIC & DANCE CLASSES

కర్ణాటక లలిత సంగీతం, కూచిపూడి, భరతనాట్యం, భగవద్గీత శ్లోకాలు, వీణ నేర్పించబడును. ప్రోగ్రామ్స్ ఇప్పించబడును. సం॥ తదరిన Dance & Music School. ✆ 77022 36092.

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Flat For Sale In Mahindra Ashvitha @ Kukatpally. Premium Gated Community. 82L.Contact :9581774338, 8297561862

Bandlaguda (Nagole) Ready to Occupy, 3BHK Dlx. Flats for Sale, GHMC Approved, Reasonable Price, Bank Loan avail. 9848885708/ 9959610113.

2BHK Flat 900 Sft, 3BHK Flat 1200 Sft, Cupboards 24 Hrs Water & Etc at Gaganmahal, Domalguda. Contact. 8790521242/ 9705714877

HOUSE FOR SALE

Indp 2BHK 19,90,000/- Nr. Hayathnagar Gated Community with all Development Loan LRS R.Laxmareddy. ✆ 9290009902/ 9441091936/ 9000139851

Indp & Duplex Houses HMDA Layout 25 L To 50L 5Km From Adibatla IT Companies Nr. ORR Loans. B.Bheem Reddy ✆ 8885060742/ 9700974808

ఇండిపెండెంట్ హౌస్ జనప్రియ వెస్ట్ సిటీ మియాపూర్ 8523890637, 9989228808 No Brokers. 60L. Negotiable

LAND FOR SALE

Agriculture Land for Sale at Mudmiyal, Chevella 7.5 Acres on Main Road About 600 Ft Frontage ✆ 9703130205

కొత్తూరు J.P దర్గాకు దగ్గరలో అభివృద్ధి చేసి ఉన్న Layout నందు 45000 sqyds తక్కువ ధరకు అమ్మకమునకు కలవు. ఆసక్తి గల ప్రమోటర్స్ సంప్రదించగలరు. PH: 98664 45777.

PLOT FOR SALE

APPA Junction @ Chevella New Venture for Low Cost Fruit Plantation, Malabar Trees, Model Farm House, Farm Plots Ph: 9849096826

Adibatla ITIR Zone HMDA Approved Plots close to TCS, CTS, ORR Junction. Fully developed. Spot Regd. Loans ✆ 9618882020.

Bachupully,Mallampet, ORR Junction (Exit-4) Road Facing Venture 150, 200 (Y) Plots with all Developments ✆ 9030033207, 9959991155.

Adibatla HMDA Approved Plots Nr. TCS, ORR, & Sagar HI-Way Facing Beside, Gurunanak Eng College, 70% Bank Loans. ✆ 9652205556.

133, 200, 267 (Sq.yd) Sandalwood Plots @ Shadnagar, Good Investment Opportunity Swarga Seema Sandalwood Farms Pvt. Ltd. ✆ 9849012500.

Miyapur E/F 120(Sq.Yds) in HUDA JCH Sai Anuragh Colony well Developed Residential Area, Bank Loan (Avl) ✆ 9640158422

Moula- Ali Industrial Plot for Sale 1023 Sq.Yards North West Corner Plot Contact: 9849619544

Sagar Road Farm Acres Plantation with Club House Rs. 1299/- Syd Nr. Tata Airopark Ibrahimpatnam for Site Visit. ✆ 9246575496

1000 Yards Commercial Plot for Sale @ Mokila Residential Zone. Compound Wall Facing Mokila Main Road. S/E. Corner. ✆ 9052400656

Adibatla 540 Acres HMDA Mega Venture Sagar Hi-way Facing @ IBP, Intl Dev LP No: 45/2017 Nr.TCS, ORR Wonderla, Loans ✆ 8919372692

HMDA approved Open Plots. 10Acr. Gated Community, Medipally, Warangal Highway, Nr. Uppal Bus Depot.✆ 9490330985/ 8639534729.

HMDA Residential Plots For Sale Near Shamshabad Airport, Electronic Sez. SBI Loans Avaialble. Mr.Vinod. ✆ 8179180126

AS Rao Nagar N/R Kara G.School 150 & 200 & 300 & 600 Sq.Yd Avbl Kuda Layout 30 Ft Road's E/F, W/F Avbl. Ph: 8977089777, 9491291111

5.88 Laks 1 Plot @ Shadnagar highway facing, DTCP with Bank loans. Gated community 24x7Sft, (Opp. Baba Dhaba) ✆ 9177385251.

శ్రీశైలం హైవే, కడ్తాల్ ఫార్మాసిటీ, ORR కి అతిసమీపంలో నెలసరి Rs: 6 వేల, సులభ వాయిదాలతో, 18 మలబార్, నిమ్ మొక్కలతో కూడిన ఫ్లాట్స్ కలవు. ✆ 8186867777

Adibatla HMDA ప్లాట్లు సాగర్ హైవే TCS, వండర్‌లా పార్కు BDL దగ్గరలో All Dev. రెడీ టు కన్‌స్ట్రక్షన్, స్పాట్ రిజి॥ లోన్స్ సౌకర్యం. ✆ 9866227875.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 96403 08635.

మేడ్చల్‌లో SAR Developers నందు HMDA Approved Layout లో ప్లాట్లు బ్యాంక్‌లోన్స్‌తో అమ్మబడును. శాంతాబయోటెక్ రోడ్ ✆ 9642841199 , 040- 29701199

విజయవాడ హైవే రామోజి ఫిల్మ్‌సిటీకి దగ్గరలో శ్రీగంధం మొక్కలతో 150, 200 గజాల ప్లాట్లు అమ్మబడును. మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. ✆ 9700363377.

WGL హైవే BB నగర్ రైల్వేస్టేషన్, నిమ్స్ దగ్గర చుట్టూ 7అడుగుల గోడతో, శ్రీగంధం, మలబార్ మొక్కలతో ఫామ్ ప్లాట్స్ 2,78,000/- లకే. మీరు ఊహించని ఆదాయం. 9959035577.

ఆదిబట్ల @ బొంగ్లూరు HMDA గేటెడ్ కమ్యూనిటీ (LP No) తో "Rich Meadows" ప్లాట్లు & ఇండ్లు అన్ని Devp తో విశ్వేశ్వరయ్య కాలేజ్ ఎదురుగా Ph: 7306432555, 8885937555

99000/- లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: 9949695027.

యాదగిరిగుట్ట వరంగల్ హైవే @ వంగపల్లి JSR గ్రూప్ సన్‌సిటిలో హైవే ఫేసింగ్‌కు DTCP 8 వెంచర్‌లలో ప్లాట్లు కలవు. రిజి॥ + రిసార్ట్స్ మెంబర్ షిప్ ఫ్రీ. సంప్ర: 9440697029.

షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,00,000/- మాత్రమే ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. సంప్ర: Maathrubhoomi Housing Pvt Ltd. # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, Nr.S.R.నగర్, P.S. అమీర్‌పేట్ ✆ 8185936389, 040-40246023.

గండిమైసమ్మ 'X' రోడ్ HMDA అప్రూవ్డ్ Open Plots for Sale (With LPNo) 12KM from బాలానగర్ 'X' రోడ్, 5KM from Pragathinagar, Kukatpally. ✆ 9948458202

శంషాబాద్ To షాబాద్ రోడ్డులో క్లియర్ టైటిల్‌తో 300 చ॥గ॥ ఫామ్ ప్లాటు కేవలం 4,50,000/- మాత్రమే, EMI: 30x10,000, డైరెక్ట్ కంపెనీ M.S. ఎస్టేట్, ✆ 9949190981

ఉప్పల్ డిపో– నారపల్లి 100 ఎ॥ HMDA Appvd గేటెడ్ టౌన్‌షిప్‌లో ఇళ్ళమధ్య E/F Plots & 2BHK Houses కలవు. మరియు ఘట్‌కేసర్‌లో 70 ఎ॥ HMDA, Hi-Fi టౌన్‌షిప్‌లో Plots కలవు. Royal ఎంట్రన్స్, Elite రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్ & క్లబ్‌హౌజ్ బ్యాంక్ లోన్స్ ✆ 9885552209

రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు లోకల్ బస్సుల సౌకర్యంతో 100 గ॥, 1,50,000/- మాత్రమే. EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathrubhoomi Housing Pvt Ltd. # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్ బ్లిస్ అపార్ట్‌మెంట్. శివబాగ్ కాలనీ, Nr.S.R.నగర్ P.S, అమీర్‌పేట్ ✆ 9849973149, 040-23739969.

గండిమైసమ్మ x రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్స్ LPNo:46/ HMDA/2017, చ॥గ॥ రూ॥ 13,700/-లకే బ్యాంక్ లోన్స్ & స్పాట్ రి॥ Ph: 9951381533.

యాదాద్రి టెంపుల్‌కి 1 Kmలో DTCP అప్రూవ్డ్ 100 Ft రోడ్ ఫేసింగ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్. ప్రతి ప్లాట్‌కి 5 గ్రా॥ గోల్డ్-ఫ్రీ. ✆ 9951662211

యాదాద్రి టెంపుల్ దగ్గర 165 Ft By బైపాస్ ఆనుకొని DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ @ 1999/- చ॥గ॥ మాత్రమే, స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9985048344/ 7093669566

850/- కే గజం యాదాద్రి కమాన్ నుండి 10KM మోత్కూర్ రోడ్‌లో 50 ఎ॥గే కమ్యూ సైట్ విత్ మలబారు ప్లాంటేషన్ ప్లాట్ సైట్ 250/ 500 స్పా ॥ రి॥ 9949973873.

శంషాబాద్ & అప్పాజంక్షన్ దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు లోకల్ బస్ సౌ॥ 100 చ॥గ॥ 9000తో మీ సొంతం, మిగిలినది EMIలో కట్టండి. ఫ్రీ సైట్ విజిట్, డైరెక్ట్ కంపెనీ RS ఎస్టేట్స్ ✆ 8790201417

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ - శ్రీశైలం హైవే IT రెసిడెన్షియల్ కారిడార్ & ముచ్చెర్ల ఫార్మాసిటి రిజనల్ రింగ్‌రోడ్డ్ ఫేసింగ్ ప్లాట్స్ కలవు ఫ్రీ॥ సైట్ వి॥ స్పాట్ రి॥ ✆ 8008134444

AP రాజధానిలో SRM, VIT యూనివర్సిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎ. గేటెడ్ కమ్యూనిటీ "శ్రీసిటీ" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర: 094904 50177.

ఆంధ్రారాజధాని అమరావతికి 5kms దూరంలో CRDA అప్రూవల్ ఎక్స్‌ప్రెస్ హైవే & IRR ఆనుకొని వెంచర్లు కలవు. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9951365143

ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 1.49 వేలకే షాద్‌నగర్, మొయినాపేట్, వికారాబాద్, సంగారెడ్డి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ 7 వేలకే బుకింగ్ & 7000x20 నె॥ ✆ 9542671999

ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 57 వేలకే 5 వేలకే బుకింగ్ & మిగతా 4000x13 నె॥ Nr. ఎయిర్‌పోర్టు @ షాద్‌నగర్ Nr. సువర్ణభూమి. ✆ 9346887779

కేవలం రూ: 1,25,000/- లకే 200 చ॥గ॥ల ఇంటిస్థలం హైదరాబాద్ (రామోజీఫిల్మ్‌సిటీ) చౌటుప్పల్ సమీపంలో NH:9, క్లి॥టైటిల్, స్పాట్ రిజి॥ ✆ 9948078062, 9848305444

బీబీనగర్ నిమ్స్, ఎయిమ్స్ ప్రక్కన అన్ని డెవలప్‌మెంట్స్‌తో తక్కువ ధరకు 150-1000 గ॥ల ప్లాట్లు కలవు. మంచి ఇన్వెస్ట్‌మెంట్. సంప్ర॥ ✆ 9703968111.

వంగపల్లి: వరంగల్ హైవేకి 1Km లో 100 Ft రోడ్ ఫేసింగ్ DTCP అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటిలో ప్లాట్లు కలవు ప్రతి బుకింగ్‌పై 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9951662211

గుంటూరు విజయవాడ మధ్య మంగళగిరి సమీపంలో గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు, S.R.M. యూనివర్సిటి 4km HCL IT Park 6 km , AP CRDA, RERA నిబంధనలతో. ✆ 99661 49858

వరంగల్ హైవే Nr. వివేరా హోటల్ HMDA అప్రూవ్డ్ లేఅవుట్ LP No. 76/ LO/ PLG/ HMDA 2016 80% లోన్ Avail Nr. MRO ఆఫీస్. రెడీఫర్ కన్‌స్ట్రక్షన్ in అపార్ట్‌మెంట్ ✆ 9133371999

150 గ॥ 15 వేలకే రిజి॥ & మిగతా 6500x16 నె॥ వాయిదాలు Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ Nr. సువర్ణభూమి ఇండ్లకు దగ్గరలో సంప్రదించండి: 9505289998

తెలంగాణ తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి Wgl హైవే దగ్గర్లో 150 ఎక॥ మెగా ప్రాజెక్ట్‌లో సకల సౌకర్యాలతో ప్లాట్లు గ॥ 3150/- ఫ్రీ సైట్ విజిట్ ✆ 9573346859.

LEASE / RENT

32,000 Sq.Feet Building 1 Acre Compound, 750 HP. Suitable for BPO Training Center, Offices, I.T. Centers. 1.5 KM distance to Highway at Gajuwaka, Visakhapatnam. 8978486474.

TO-LET

Independent 3BHK Duplex Villa for Rent at Villa Orchids in Kowkur, 1940 Sq.Ft. Semi Furnished. Contact: 8330968623.

COMMERCIAL

Bank/ Offices, 2500Sft G.Floor Godown 2500Sft Cellar near Sagar ring road L.B.Nagar contact: 9000139851.

JOBS

Part/Full Time Home Based On/Offline, DataEntry, Ad-Posting, Copy-Paste, SMS Send, Form Filling, Page Type Convert to Words, No Target, Earn:25-40K. 6Y.Old Govt.Reg. Co. AN ISO:9001-2015 Certified Co, Daily/Weekly Pay. Free Trng.& 9502750123/ 7095750123/ 040-42000192/ 94.

Telecallers, Sales/ Pickup Executives, Office boy Wanted Urgently @ Neredmet, Sainikpuri Ph: 7995005975

Akshayapatra Foundation Required Cooks & Production Supervisors Attractive Salary. Ph: 8499823371/ 8886591919

Wanted Staff. Hotel Sri Simran Park. Front Office Female Receptionist, House Keeping Boys & Girls, Supervisors, G.M Operation, G.M.Sales, Service Boys. Regimental Bazar, Sec-bad. Ph: 9000501111, 9030000943.

Wanted ITI Electricians with 2 Yrs Experience. Laxmi Electricals Contact: 9848017025/ 040-40210543

Wanted @ MNC 77 Vacances Hyd Branch Qly +2, ITI Degree, Diploma Etc. Earn 9,000/- - 16,000/- Free Hostel, Age: 18-28 ✆ 040-65140422/ 9246222604.

Wanted Experienced Sales Man, Watchman, and Office Boy for Jewellery Showroom Situated at Gunfoundary. Minimum Experience Required 5 Years from Jewellery Shop for Salesman. Interview Time 12:00 Noon to 2:00 PM. Interested may Contact Lakshmi Jewellers, C-4. Mayur Kushal Compelx, Gunfoundry Abids, Hyd. Ph: 8008722258

Jewellery Showroom in Jubilehills require Sr. Salesman, Floor Manager, Accountant, Asst. Accountant, Data Entry Operators, All Male only. Contact: 9441436385, 9000703311.

Wanted Telecallers for Home/ Mortgage Loans, Pickup Boys, Sales Exe Receptionist, Team Leaders. Salescum- Collection Exe. ✆ 7396062852/ 040-27504131

Wanted Experienced Photo/ Videographers and Album Designers. To Work in Photo Studio ✆ 9849261325/ 9396661325

UBER Bike Taxi: మీ 2 వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో HMDA బీబీనగర్ వెం॥లో టెలికాలర్స్ (F), Mrkt -Exe/ T.L (M/F) & LIC ఏజెంట్స్ కావలెను. 9848633188/ 9652324064.

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్ ప్లాట్లు మీ ప్రాంతంలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన మార్కెటింగ్ మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83310 22223.

డైరెక్ట్ జాబ్, నర్సింగ్‌కేర్, పేషెంట్ కేర్ కొరకు (M/F) స్టాఫ్ కావలెను. జీతం: 8000/- - 16000/- వరకు ఉచిత వసతి + భోజనం + చదువున్నా/ లేకున్నా. ✆ 9966310431/ 9010137634.

నిరుద్యోగులకు శుభవార్త ఆదిబట్లలోగల ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో HMDA ఓపెన్ ప్లాట్లు కమీషన్ పద్ధతిలో మార్కెటింగ్ చేయుటకు M/F, సీనియర్ సిటిజన్ టీమ్స్ కావలెను. 9640828777

ఫీజులేదు. షాపింగ్‌మాల్స్, మల్టీప్లెక్స్‌లో సేల్స్ బాయ్స్ &ప్రముఖ LTD కం॥లో హెల్పర్స్, సూ॥వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్ కా॥ జీ: 9-20వేలు, ఫ్రీరూం, మీల్స్, ESI, P.F Ph: 9866264278.

అర్జంటుగా డైరెక్ట్ (తెలుగు) మాట్లాడే కా॥సె॥కై M/F స్టాఫ్, DSNR, ఉప్పల్, సి॥బాద్, అ॥పేట, ECIL, KPHB, MP, B.హిల్స్, హైటెక్‌సిటీ P/F, D/N. జీ: 14-25 K, Q: 10th- PG. ✆ 7032473870.

ఉద్యోగ అవకాశం: 2. అకౌంటెంట్స్, 5 మేనేజర్స్, Age: 25-30, విద్య: డిగ్రీ- ఆపైన, Bike- Must, 2 ఆఫీస్‌బాయ్స్, M.S ఎస్టేట్, మియాపూర్ Ph: 9030095027

కొండాపూర్‌లోని కొత్తగా ప్రారంభం కాబోతున్న హోటల్‌కి (రెస్టారెంట్‌కి) రిసెప్షనిస్ట్ (F- యంగ్ & టాలెంటెడ్) & M/F అకౌంటెంట్ స్టివార్డ్స్, కెప్టెన్స్, దోశ మాస్టర్లు, రుబ్బింగ్ మాస్టర్లు, అసిస్టెంట్ కుక్‌లు, స్టాల్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. సంప్ర: 8686146906

హైదరాబాద్‌లో బైక్ గల డెలివరీ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. నెల జీతం రూ. 14000+ రూ. 4000/- వరకు ప్రోత్సాహకాలు. సంప్ర: 9059375935, 9676494466

5 స్టార్ హోటల్ డైలీపేమెంట్ క్యాటరింగ్ బాయ్స్ P:400/- F:700/- గర్ల్స్ P:400/- F:1400/- రూం + మీల్స్ ఫ్రీ, సెక్యూరిటీగార్డ్స్, హౌస్‌కీపింగ్ (6000/- 15000/-) ✆ 9666846298/ 7330753758

రియల్‌కంపెనీకి డైరెక్ట్ పోజిషన్స్ కొరకు టీమ్‌లీడర్లు, ఆఫీసర్స్, మేనేజర్స్, లేడి టెలికాలర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఏదైనా మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్నవారు ✆ 8121333347

హోటల్ నందు టిఫిన్‌మాస్టర్, సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు ఇడ్లీ, దోశ, పూరి, కటింగ్ మాస్టర్స్, బిర్యానీ అసిస్టెంట్స్, కెప్టెన్స్, స్టాల్‌బాయ్స్, క్లీనర్స్, డ్రైవర్స్ కా॥. కర్మన్‌ఘాట్ ✆ 9030728392/ 9700101013



EENADU CLASSIFIEDS

JOBS

అర్జంటుగా లేడి కంప్యూటర్ డెటా ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం అనుభవం కలవారు సంప్రదించండి. బేగంపేట. Ph: 8885500036.

హిమాయత్‌నగర్ స్ట్రీట్‌నెం- 6 బాయ్స్ కాలేజిలో 40 సం॥ వయస్సు గలవారు ఆయాలు కావలెను. పనివేళలు: 9AM- 3.30 PM జీతం: 7 నుండి 9 వేలు. ✆ 9908422701

5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 450-900/- P/F టైం రూం + మీల్స్ స్పాట్ పేమెంట్స్ ✆ 7995280048, 9666847563.

అఫ్జల్‌గంజ్ ఏరియాలోని ప్రముఖ సంస్థలో పనిచేయడానికి అనుభవంగల సెక్యూరిటీ గార్డ్సులు/ సూపర్‌వైజర్సులు/ సెక్యూరిటి ఆఫీసర్లు వెంటనే కావలెను. 9గం॥. PF + ESI. ✆ 9100041667

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కం॥లో పనిచేయుటకు (M/F) ఎగ్జిక్యూటివ్స్, MM, AGM లు కావలెను. Fixed సాలరీ, మొబైల్ బిల్, పెట్రోల్, ఇన్సెంటివ్స్ కలవు. Ph: 7396923573.

3 సంవత్సరాల అనుభవంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్, Q: MBA HR, ఆటోమోబైల్ ఎలక్ట్రిషియన్, గ్యారేజి ఇంచార్జి కావలెను. ✆ 7093600711/ 8008300678

వంట మనిషి మరియు కటింగ్ మాస్టర్లు కావలెను. సంప్రదించు నెంబర్ ✆ 7673928143, 8790500033

విశాఖపట్నంలో స్వీట్‌షాపులో పనిచేయుటకు (Male) హోమ్‌ఫుడ్ మూస్టర్, హెల్పర్స్ సేల్స్‌మెన్స్ కావలెను. Contact: 9491862379.

విజయవాడలో ప్రముఖ రబ్బర్ కంపెనీకి రబ్బర్ లైనింగ్ అనుభవం ఉన్నవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Pf, ESI కలవు. సంప్ర: 90300 03554.

SRనగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్ టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ:18-30, D/N షిఫ్ట్స్, M/F మంచి జీతం. # 3rd ఫ్లోర్, గ్రీన్‌హౌస్ బిల్డింగ్ పాస్‌పోర్ట్ ఆఫీస్ ప్రక్కన మైత్రివనమ్. 9391339848.

DSNR డైరెక్ట్ జాబ్. వెంటనే కావలెను. కాల్‌సెంటర్, కస్టమర్‌కేర్, టెలికాలర్స్, డాటాఎంట్రీ, M/F, జీ: 8-15K, Q: SSC-PG, కోణార్క్ థియేటర్ లేన్. Ph: 9390055414.

MNC కంపెనీకై సె॥గార్డ్స్ & సూ॥వైజర్స్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, గచ్చిబౌలి & హైటెక్‌సిటీలో కా॥, జీ: 13,000 & 17,000/-, 8 గం॥, ESI, PF & Bonus. ✆ 8096242482/ 8885224546/ 7989094312

ITI Arc వెల్డర్స్ TIG/MIG వెల్డర్స్ హైదరాబాద్‌లో మల్టీనేషనల్ ఇండస్ట్రీ కొరకు 1-5 సం॥ అనుభవం కలిగినవారు కావలెను. మేడ్చల్ & పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. 14/8/2017 నుండి 17/8/2017, 11 am నుండి 4 pm వరకు సంప్రదించండి. 9052600062, 9700622262.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీకి హబ్సిగూడ ఆఫీస్‌లో టెలిమార్కెటింగ్ చేయుటకు డిగ్రీ to PG Female Telecallers కావలెను. జీతం: 10,000+ బస్‌పాస్+ఇన్సెంటీవ్ ✆ 9989242821.

ఆఫీస్ ఇన్‌చార్జ్ వెంకటగిరి, జూబ్లిహిల్స్‌లో పని చేయుటకు 40 సం॥ పై బడినవారు, ఇంగ్లీషు, తెలుగు భాషలో పరిజ్ఞానము కలిగినవారు కావలెను. 7337334950.

నిజాంపేటలో ఉన్న మా కాలేజీ హాస్టల్‌లో భోజనం మరియు టిఫిన్ చేయుటకు వంట మాస్టర్ కావలెను. జీతం:15000 + రూము వసతి కలదు ✆ 9515306612/ 9246528830

షాడోఫ్యాక్స్‌కు 200+ డెలివరీ బాయ్స్ కావలెను. బైక్/ DL తప్పనిసరి. జీతము 20 వేల వరకు ఉంటుంది. ★ వెంటనే చేరవలెను. మిస్డ్ కాల్ యివ్వండి- : 01139586596

MARKETING / SALES

Wanted Mktg Telecallers, MKTG Exe, Managers for A Reputed Company L.B.Nagar Good Salary + Comm + Inc ✆ 8297111573/ 8328090104

Delta Reach Marketing Pvt Ltd is hiring it's pilot batch for work from home Sales Executives. Sal-Rs. 12,000 + Incentives + Referral Bonus. Walk in Interviews from 12-14 Aug @ 811, Avalon, Nanalnagar, After Olive Hospital, Mehdipatnam, Hyd. Email: drmplhyd@gmail.com

Wanted Experienced Agri Graduates/ Diploma Candidates for Marketing Seeds Based at Tirupathi, Rajahmundry, Hyderabad & Nizamabad. Apply gkindianhynas@gmail.com, GKB Pvt Ltd, Hyderabad.

FACULTY / TEACHERS

Global Art Kompally Center Invites Young Female as Course Instructor with a Passion for Working with Children Having Flair for Art & Good Communications Skills. Work Only Saturday, Sunday. ✆ 9705782140 (11-2PM)

Part Time Job for Working Teachers/ Lecturers Work at Home in Your Free Time ✆ 9705571271/ 9705464264

DRIVERS

Wanted Drivers with Badge No. Please Contact No: 9030997751, 9030887752.

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

హైదరాబాద్ I.T. కంపెనీలో పని చేయుటకు హెవీ/ బ్యాచ్ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. జీతం:15000/- + OT డే డ్యూటి కలదు. ✆ 9121625607

OLA క్యాబ్స్ నడుపుటకు బ్యాడ్జి నంబరు కల్గిన గతంలో OLA/ UBER నడిపిన అనుభవం ఉన్నవారు మాత్రమే. జీ: 20 వేలు. D/D డ్యూటీ, 24 గం॥ L.B.Nagar ✆ 8106666644

L.B.నగర్ & ఉప్పల్ నుండి ఇస్నాపూర్ వరకు బస్సులు నడుపుటకు హెవి వెహికల్ లైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. ✆ 9848593333, 9133073333

BPO / CALL CENTER

Wanted Female Tele-Callers Fresh/ Experience Salary Starts from 10,000/- + Incentives + Lunch @ Ameerpet ✆ 9652165438

MEDICAL

Wanted Staff Nurse/ANM for Multi Speciality Clinic @ Miyapur. Salary: 8k-10k. Exp: 2-3years Cont: ✆ 9701262673 / 9160483484

SECRETARIAT - OFFICE STAFF

ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. Kattedan/ Tallyలో అనుభవము కలిగి ఉండవలెను. careers@jainayurvedic.com

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్సు & Gunmen కావలెను. గార్డ్స్‌కి జీతం: 11,000/- & గన్‌మెన్‌కి జీతం: 20,000/- & ఆపైన ఫ్రీ ఫుడ్ కలదు. ✆ 9966682926/ 9949182267.

BEAUTICIAN

Wanted Female SPA Therapies Professionals Fresh/ Exp. Salary Starts from/ Rs.10,000/- Rs.12000-20,000 @ Ameerpet. ✆ 9100051060.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

దసరాకి ఒరిస్సా 5 రోజుల AC యాత్ర సెప్టెంబర్ 26న పూరి, కోణార్క్, భువనేశ్వర్, గిరిజాదేవి శక్తి పీఠం, అన్నవరం, తలుపులమ్మ లోవ, సింహాచలం, అరసవిల్లి, శ్రీకూర్మం, శ్రీముఖ లింగం, పిఠాపురం, ద్రాక్షారామం, ద్వారాకాతిరుమల. లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కావేరి పుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం,మూకాంబిక 7 రో॥ 7200/-10-9 & 15-9 ★ కాశిమినిటూర్,కాశి,ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 9618933189.

8/9, కావేరినది పుష్కరాలు, గోకర్ణం, శృంగేరి, ఉడిపి, వోర్నాడు, మైసూర్, బెంగుళూర్, అలిబేడు, ఏలూరు, కుక్కి, 15 యా॥10రో॥ 10,800/- 21/10 వైష్ణవిదేవియాత్ర 12800/- రై॥బ॥వ॥భో॥ ✆ 9849274315.

కావేరీ పుష్కర యాత్ర (ప్రతిరోజు) శ్రీరంగపట్నం (కర్నాటక) 5 క్షేత్రాలు 3 రో॥ మనిషికి రూ॥ 8,500/- గంగాసాగర్- కామాఖ్య -19/11-12 రో॥ సహస్ర టూర్స్ ✆ 7993478851/2/3

కావేరి పుష్కరాలు Sep-13-23, 2 రాత్రిలు, 3 పగలు, అన్ని వసతులతో 9,250/7,250/- ఒక్క మనిషికి, పుష్కర స్థానం శ్రీరంగపట్నం , కర్ణాటక Ph: 9494873377/ 9494723377

SVR Tourism 10/9/17 కావేరి పుష్కరాలు & గోవ (8N/9D) (మైసూర్, కూర్గ్, కుక్కి, దర్మస్థల, హాలీబీడు, శృంగేరి, మురుడేశ్వర, గోకర్ణ) ట్రైన్, బస్సు, భో Rs:11,999/- ✆ 9177723999/ 9177787999

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



నృత్యాలు చేస్తున్న మహిళలు



చిన్నాపెద్దా కలిసి ర్యాలీలో..



తీజ్ బుట్టతో యువతి

మంచి వరుడు రావాలని.. వర్షాలు కురవాలని.. 'తీజ్'

ప్రకృతితో మమేకమైన నిష్కల్మషమైన సంస్కృతి సంప్రదాయలతో తమ ప్రత్యేకను నిలుపుకొంటూ గిరిజనులు తీజ్ ఉత్సవాన్ని నిర్వహించారు. వర్షాలు కురవాలని.. పంటలు బాగా పండాలని.. పిల్లలకు రోగాలు రాకుండా ఉండాలని... పడుచు అమ్మాయిలు మంచి వరుడు రావాలని కోరుకుంటూ గిరిపుత్రికలు జరిపే పండుగ తీజ్ ఘనంగా ముగిసింది. ఓయూలో తొమ్మిది రోజులుగా చేస్తున్న ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. – న్యూస్‌టుడే, ఓయూ





కూకట్‌పల్లి గిరిజన సంఘం ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీలో వారం రోజులుగా జరుగుతున్న బంజారా తీజ్ ఉత్సవాలు ఆదివారం ముగిసాయి. కాలనీ రెండో రోడ్డు మైదానంలో జరిగిన ముగింపు వేడుకల్లో గిరిజన సంఘం నేతలు, మహిళలు, పిల్లలు పాల్గొని ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మొలకల పండుగలో భాగంగా ఉత్సవాల తొలిరోజు గిరిజన అమ్మాయిలు బుట్టల్లో నాటిన గోధమ విత్తనాలు మొలకలుగా తయారవ్వగా వాటిని ఊరేగింపుగా తీసుకెళ్లి ఐడీఎల చెరువులో నిమజ్జనం చేశారు. – న్యూస్‌టుడే, కేపీహెచ్‌బీకాలనీ

బంజారా సంప్రదాయం ఉట్టిపడిన తీజ్ వేడుకలు

కవాడిగూడ : బంజారా గిరిజనుల తీజ్ వేడుకలు సంప్రదాయ బద్ధంగా జరిగాయి. ఆదివారం ట్యాంక్‌బండ్ రోటరీ పార్కులో సేవాలాల్ సేన గ్రేటర్ హైదరాబాద్ కమిటీ తీజ్ ఉత్సవాలను నిర్వహించింది. నగరంతోపాటు శివారు జిల్లాల నుంచి గిరిజనులు తరలివచ్చారు. గోధుమ మొలకలు ఉన్న వెదురు బుట్టలను యువతులు తలపై పెట్టుకుని వచ్చి వేదికపై ఉంచారు. వేదిక ముందు నృత్యాలు చేశారు. తర్వాత సోదరులు పీటలపై నిలబడిన యువతుల కాళ్లను కడిగారు. వివాహం కావలసిన యువతులు గోధుమలు నానపోసి ఉపవాస దీక్షలు పాటించారు. తొమ్మిది రోజుల తర్వాత గోధుమ మొలకలను తీజ్ వేడుక పేరిట హుస్సేన్‌సాగర్ జలాల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సేవాలాల్ సేన అధ్యక్షుడు బుక్యా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ బంజారా గిరిజనులు సహజంగా ప్రకృతి ఆరాధకులు అన్నారు. సంప్రదాయంగా కొన్ని వేడుకలు అనాది నుంచి వస్తున్నాయని చెప్పారు. ప్రత్యేకంగా యువతులు తీజ్ వేడుకలు నిర్వహిస్తారన్నారు. మంచి భర్త లభించాలని, వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని వనదేవతలను వేడుకుంటూ ఉత్సవం నిర్వహిస్తామన్నారు. సేవాలాల్ సేన గ్రేటర్ అధ్యక్షుడు రాంబాబునాయక్ మాట్లాడుతూ నగరంలో 60 బంజారా గిరిజనుల బస్తీలు ఉన్నాయన్నారు. సేవాలాల్ సేన ప్రతినిధులు సురేశ్‌నాయక్, మధునాయక్, కల్యాణ్ నాయక్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.







తీజ్ ఉత్సవాలకు గోధుమ మొలకల బుట్టలతో వస్తున్న మహిళలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న బుక్యా సంజీవ్ నాయక్

డ్రగ్స్‌ను వ్యతిరేకిస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ

కార్ఖానా, న్యూస్‌టుడే: డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ ప్రాంతం మడ్‌ఫోర్ట్ లోని మైదానంలో మూడు రోజులపాటు జరుగనున్న టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ ఆదివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజి మంత్రి దానం నాగేందర్ టోర్నీని ప్రారంభించి మాట్లాడారు. యువత డ్రగ్స్ భారిన పడకుండా తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకునేందుకుగాను క్రీడల్లో పాల్గొనాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఈ టోర్నీని నిర్వహిస్తున్నారన్నారు. కేసులు నీరుగారకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మడ్‌ఫోర్ట్ మైదానాన్ని స్టేడియంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ టోర్నీలో రాష్ట్రంలోని వివిధ ఛీ॥జిజిల్లాలకు చెందిన 100 జట్లు పాల్గొంటున్నాయని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లభ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్, కంటోన్మెంట్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.



టోర్నీని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి దానం నాగేందర్



పరుగులో మేయర్ దంపతులు, దేవీప్రసాద్, ఫసియుద్దీన్ తదితరులు

ఆరోగ్య నగరంగా మార్చుకుందాం

5కే పరుగులో మేయర్



పరుగులో ఉత్సాహంగా పాల్గొన్న యువతులు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌ను ఆరోగ్య నగరంగా మార్చుకుందామని నగర మేయర్ బొంతు రామ్మోహన్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలు లేని హైదరాబాద్ కోసమంటూ ఆదివారం నెక్లెస్ రోడ్డులో చేపట్టిన 5కేరన్‌ను మేయర్ ప్రారంభించారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వందల సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మాత్రమే కాకుండా కల్తీ కూడా విరుచుకుపడుతోందన్నారు. నగర యువత కంకణం కట్టుకుంటే వీటికి అడ్డుకట్ట పడుతుందన్నారు. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్ మాట్లాడుతూ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అసాంఘిక కార్యకలాపాలన్నీ అంతమొందించాలన్నారు. కార్యక్రమంలో టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు కారెం రవీందర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ బాబా ఫసియొద్దీన్, ఇంటర్నేషనల్ వైశ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, యువ ప్రతినిధులు రవిచరణ్, స్నేహిత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న యువతులు

భక్తిశ్రద్ధలతో గంజివార్పు మహోత్సవం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: మేల్ మరవత్తూర్ ఆదిపరాశక్తి గంజివార్పు కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మేల్ మరవత్తూరు ఆదిపరాశక్తి ఆధ్యాత్మిక ప్రచార సంస్థ ఆధ్వర్యంలో కీస్ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రెజిమెంటల్‌బజార్‌లోని జూలమ్మ దేవాలయం నుంచి కీస్ హైస్కూల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. గంజి కుండను తలపై పెట్టుకుని అమ్మవారిని రథంపై ఉంచి భక్తితో పాటలు పాడుతూ భక్తులు సాగారు. కీస్ హైస్కూల్‌లో ఉదయం నుంచి ఆదిపరాశక్తి వళిపాడు పూజలతో మొదలైంది. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి, శివసేన నాయకులు మురారి అమ్మవారిని దర్శించుకున్నారు. సంస్థ అధ్యక్షుడు కళాధర్, ప్రధాన కార్యదర్శి హరినాథ్‌గుప్తా మాట్లాడుతూ ప్రతి ఏటా 4వేల మంది వరకు మహిళలు మూడు రోజుల దీక్షలో భాగంగా అమ్మవారికి ఇరుముడి కట్టుకుని తమిళనాడులోని మేల్ మరవత్తూర్ దేవాలయానికి వెళ్లి సమర్పిస్తారని చెప్పారు.



గంజివార్పు ఉత్సవంలో దీపారాధన

డబ్బులుంటేనే శ్రీమంతులు కాదు. మంచి మనసుతో ముందుకొచ్చే ప్రతి ఒక్కరూ శ్రీమంతులే అవుతారు.. ఇలా నగరంలో వివిధ రూపాల్లో పేదలకు, అవసరార్థులకు, ఆపన్నులకు సేవ చేస్తున్న వారు ఎందరో ఉన్నారు. ఏదో ఒక రూపంలో సేవ చేసేందుకు పెద్దమనసుతో ముందుకొస్తున్నారు. అయితే ప్రజల్లో ఉన్న సేవా దృక్పథాన్ని ఓ సమున్నత లక్ష్యంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం 'సంకల్ప్ పర్వ్'గా పిలుపునిచ్చింది. సమాజ హితానికి ప్రతి ఒక్కరినీ కంకణబద్ధులను చేయాలనే ఆ పిలుపు నగరంలో చాలా మందిని ఆలోచింపజేసింది.

– న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్



టీచ్ ఫర్ ఛేంజ్‌లో రకుల్ ప్రీత్ సింగ్

సమాజహితం. సంకల్పిద్దాం!

● 'సంకల్ప్ పర్వ్'కు కేంద్ర ప్రభుత్వం పిలుపు

● సరికొత్త మార్గాల్లో ముందుకొస్తున్న దాతలు

క్విట్ ఇండియా ఉద్యమం(ఆగస్టు 9)ని ఒక మైలురాయిగా తీసుకొని దేశాన్ని బలంగా, సుసంపన్నంగా, సమ్మిళితంగా తీర్చిదిద్దడానికి ప్రతినబూనాలంటూ కేంద్ర ప్రభుత్వం సంకల్ప్ పర్వ్(సంకల్ప దినం)గా ప్రకటించింది. ఇప్పుడు తీసుకున్న సంకల్పం.. 2022 స్వాతంత్ర్యం దినం నాటికి దేశ స్థిరత్వానికి, ప్రగతికి బాసటగా నిలుస్తాయని ప్రభుత్వం భావించి పిలుపునిచ్చింది. సమాజం గురించి ఆలోచించడం నగర వాసికి కొత్త కాదు. ఆస్పత్రులు, ఆలయాల్లో నిత్య అన్నదానాలు, మానవత్వం చాటే గోడలు ప్రతి గల్లీలోనూ కనిపిస్తాయి. యూత్ ఫర్ సేవా, హైదరాబాద్ యూత్ క్లబ్, నవ సేవకులు అంటూ ఎన్నో సంఘాలు, మహిళా సంఘాలు, సంస్థలు ఉత్తమ సమాజం కోసం పాటుపడుతున్నాయి. ఇవే కాదు.. పేద పిల్లలకు ఫ్యాషన్ పాఠాలు చెప్పే లకోటియా ఫ్యాషన్ స్టూడియో, రోడ్డు గుంతపడినా, ట్రాఫిక్ జామైనా తనలో సేవకున్ని మేల్కొలిపే ప్రకాశ్ ముదిరాజ్, చలి కాలంలో దుప్పట్లు పంపిణీ చేసే మిర్రర్స్ సంస్థ అధినేత విజయలక్ష్మి వంటి వారు నగరంలో ఎందరో ఉన్నారు.. అలాంటి సేవామూర్తులు, పెద్దలు ఈ స్వేచ్ఛా దినోత్సవాన ఏం సంకల్పించారో తెలుసుకుందాం.

మార్పు కోసం..

టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బెంగళూరులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల విద్యపై పట్టుసాధించే ప్రయత్నం చేస్తోంది. దాదాపు 120 మందికి పైగా వలంటీర్లు తెలంగాణలో 28, ఏపీలో 10 పాఠశాలల్లో సేవలను అందిస్తున్నారు. నటులు రకుల్ ప్రీత్ సింగ్, రెజీనా, మంచులక్ష్మి, రానా, సుష్మితాసేన్, దియామీర్జా వంటి ప్రముఖులూ భాగస్వాములుగా ఉన్నారు.

● **సంకల్పం:** పెగా సిస్టమ్స్ సంస్థతో కలిసి తెలంగాణలో ఎనిమిది, మరో రెండు బెంగళూరులో ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధి చైతన్య అంటున్నారు. వీటి ద్వారా కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, స్కూల్ పెయింటింగ్, ఆర్ట్ వర్క్ ఇలా అన్నింటిని కార్పొరేట్‌కు దీటుగా అందించాలనే ప్రయత్నంలో ఉన్నారు. వైజాగ్, కోయంబత్తూరు, చెన్నై, తిరువనంతపురం, పుణె, నాగ్‌పూర్, కోల్‌కతా ప్రాంతాలకూ విస్తరించేలా ప్రణాళిక వేశారు.

చదువులో భాగమవుతూ..

లండన్‌లో ఎంబీఏ చదివిన ప్రత్తిపాటి రాజేష్ నగరానికి వచ్చి తల్లి సూర్యకుమారి జ్ఞాపకంగా సూర్యకుమారి అబ్రహం మెమోరియల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నారు. స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ తరగతులు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాసులను ఉచితంగా అందిస్తున్నారు.

● **సంకల్పం:** ప్రతి ఒక్కరూ చదవాలి. పుస్తకాలు లేవని, తిండికి లేదని చదువు మధ్యలో ఆపే ఘటనలే ఉండొద్దని రాజేష్ సంకల్పించారు. రానున్న రోజుల్లో విద్యా ఉపకరణాలతో కూడిన స్కూల్ కిట్స్ ఇచ్చేందుకు సిద్ధం చేశారు. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక వేస్తున్నారు.



విద్యార్థికి చెక్కు ఇస్తున్న రాజేష్



లాక్మే వేదికపై రెజీనాతో డిజైనర్ శైలేష్ సింగానియా

ఫ్యాషన్ సేవ..

ఫ్యాషన్ రంగంలో ఒక్కొక్కరి ఒక్కో తీరు. నగరానికి చెందిన సింగానియాస్ డిజైనర్ స్టోర్ నిర్వాహకులు శైలేష్ సింగానియా పేదల సహాయార్థం నిర్వహించే ప్రదర్శనలకు ఉచితంగా డిజైన్లు అందిస్తుంటారు.

● **సంకల్పం:** చేనేత వస్త్ర తయారీదారులకు సేవ చేయాలని లక్ష్యంతో ఉన్నారు. లాక్మేలో చేనేత దుస్తులను ప్రదర్శించాలని భావిస్తున్నాను. ముమ్ముందు చేనేత కార్మికులు రూపొందించిన దుస్తులనే ప్రత్యేకంగా తీర్చిదిద్ది అంతర్జాతీయ వేదికల మీద ప్రదర్శించాలని భావిస్తున్నారు.

విద్యార్థులకు సంచార గ్రంథాలయాలు

ఫ్యాషన్ యాత్ర.. ఈ వస్త్రోత్పత్తుల ప్రదర్శన జరిగేది బంజారాహిల్స్‌లోని నక్షత్రాల హోటళ్లలో కాని వాటి ఫలాలు పొందేది పేద బాలికలు అంటున్నారు. . నిర్వాహకురాలు కామినీ సరాఫ్. దాదాపు పదకొండేళ్లుగా నన్హికలీ అనే సంస్థ ద్వారా పేద బాలికల విద్యకు ఇలా కృషి చేస్తున్నారు.

● **సంకల్పం:** రానున్న ఐదేళ్లలో పేద బాలికల చదువు విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. తన కుమారుడి ఆధ్వర్యంలో ఒక మొబైల్ లైబ్రరీ వ్యాన్‌ను ఏర్పాటుచేసి పేదలకు విద్యను అందించాలని ప్రణాళిక వేశారు. హైదరాబాద్‌లో ఈ సేవలను ప్రారంభించి వివిధ ప్రాంతాలకు విస్తరించాలని కామినీ సరాఫ్ ప్రయత్నిస్తున్నారు.



ఫ్యాషన్ యాత్ర ప్రదర్శనలో విద్యార్థులతో కామినీ సరాఫ్



ర్యాలీలో పాల్గొన్న బాలలు


'చేతులు జోడించి నమస్కరించడం సంప్రదాయం'

కంటోన్మెంట్: చేతులను జోడించి ఎదుటివారికి నమస్కరించడం భారత సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుందని, అలాంటి మన సంస్కృతి, సంస్కారాలను నగరవాసులకు చాటిచెప్పేందుకు సిరిమువ్వ ఆర్ట్స్, మెజీషియన్స్ అకాడమీ ప్రతినిధులు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుండడం గర్వకారణమని ఉత్తర మండలం డీసీపీ సుమతి అన్నారు. ఆదివారం టివోలీ గార్డెన్స్ నుంచి కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం వరకు 'స్వచ్ఛ నమస్కార్ వాక్'ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుమతి, బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ, వర్ధమాన నటి అదితితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



కార్యక్రమంలో డీసీపీ సుమతి

గోల్కొండ కోటపై భారీ బందోబస్తు



కోట వద్ద సన్నాహక కృత్యం

ఈనాడు, హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సాఫీగా నిర్వహించేందుకు నగర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం వేడుకల్ని జరపనున్న గోల్కొండ కోట ఆవరణతోపాటు పరిసరాల్లో సుమారు 5 వేల మంది సిబ్బందితో భద్రతను పర్యవేక్షించనున్నారు. ఆ ప్రాంతాన్ని ఆదివారమే అధీనంలోకి తీసుకున్న పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలను ప్రారంభించారు. పారామిలిటరీ, సీఐఎస్ఎఫ్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాల సహకారంతో పరిసరాల్లోని గుట్టల్లో కూంబింగ్ నిర్వహించారు. మంగళవారం వేడుకలకు హాజరయ్యే సందర్శకుల వాహనాల కోసం ప్రత్యేకంగా పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన పక్షంలో దివ్యాంగుల కోసం వీల్‌ఛెయిర్ సదుపాయాన్ని కల్పించనున్నారు. 'జాతీయ పండుగ కావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేశాం. సీఎం క్యాంపు కార్యాలయం నుంచి కోట వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ఇప్పటికే రెండుసార్లు రిహార్సల్స్ చేశాం..' అని నగర పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డి తెలిపారు.

ట్రాఫిక్.. పార్కింగ్ ఏర్పాట్లు ఇలా..

- రాందేవ్‌గూడ నుంచి గోల్కొండ కోట వరకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వాహనాలను అనుమతివ్వరు.
- రాందేవ్‌గూడ ప్రవేశమార్గం నుంచి కోటకు వన్‌వే ఏర్పాటు చేశారు. ఇదే ప్రాంతంలో ఉదయం 7.30 నుంచి 10 గంటల వరకు 'ఎ', 'బి', 'సి' స్టికర్లతో పార్కింగ్ ఉంటుంది. ఈ మార్గంలో కార్లను పరేడ్ ప్రారంభం కాక ముందు వరకు అనుమతిస్తారు. తిరిగి ఉత్సవాలు ముగిసిన తర్వాతే కోట నంచి రాందేవ్‌గూడ వైపు కార్లను పంపిస్తారు.
- సికింద్రాబాద్, బంజారాహిల్స్, మాసబ్‌ట్యాంక్, మెహిదీపట్నం వైపు నుంచి వచ్చే 'ఎ', 'బి', 'సి' పాస్‌లు కలిగిన కార్లు రైతీబౌలి కూడలి, నానల్‌నగర్ కూడలి మీదుగా వచ్చి.. అక్కడి నుంచి ఎడమవైపు తిరిగి బాలికసదన్, ఆంధ్రా ఫ్లోర్‌మిల్స్, లంగర్‌హౌస్ పైవంతెన, టిప్పుఖానా బ్రిడ్జి, రాందేవ్‌గూడ వరకు రావాలి. అక్కడ కుడి వైపు తిరిగి మకాయి దర్వాజా గుండా కోటకు చేరుకొని కేటాయించిన స్థలాల్లో వాహనాల్ని నిలుపుకోవాలి.
- 'డి', 'ఇ', 'ఎఫ్' కారు పాస్‌లు కలిగిన వాహనదారులు టోలిచౌకి, షేక్‌పేట నాలా మీదుగా సెవెన్ టూంబ్స్(బంజారా దర్వాజా) వైపు నుంచి మాత్రమే కోటకు చేరుకోవాల్సి ఉంటుంది. వీరిని రాందేవ్‌గూడ, మకాయి దర్వాజా గుండా అనుమతించరు.
- సికింద్రాబాద్ పరేడ్ మైదానం వద్ద జరిగే వేడుకల నిమిత్తం ట్రాఫిక్‌ను టివోలి కూడలి వద్ద నుంచి బ్రూక్‌బాండ్, ఎన్‌సీసీ జంక్షన్ వైపు మళ్లిస్తారు. టివోలి కూడలి నుంచి ప్యారడైజ్ వైపు ఉదయం 8-9 గంటల మధ్యలో ట్రాఫిక్‌ను అనుమతించరు.

ఇవి నిషేధం..

కోటలో జరిగే వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే సందర్శకులు తమ వెంట బ్యాగులు, బ్రీఫ్ కేసులు, కెమెరాలు, టిఫిన్ బాక్సులు.. లాంటివి తీసుకొచ్చేందుకు అనుమతించరు.

రాజ్‌భవన్ రోడ్డులోనూ ఆంక్షలు

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్స వేడుకలను పురస్కరించుకొని గవర్నర్ ఇచ్చే తేనీటి విందుకు ప్రముఖులు హాజరవుతున్న దృష్ట్యా రాజ్‌భవన్ రోడ్డులో నగర ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలను విధించారు. మంగళవారం సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8 గంటల వరకూ రాజ్‌భవన్ రోడ్డులో ఈ ట్రాఫిక్ ఆంక్షలుంటాయని పేర్కొన్నారు. సోమాజిగూడలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి ఆ మార్గంలో రాకపోకలను నియంత్రిస్తున్నారు. ఖైరతాబాద్ చౌరస్తా నుంచి రాజ్‌భవన్ రోడ్డులో వెళ్లే మార్గాన్ని కూడా ఈ సమయంలో మూసి వేస్తున్నారు.

గవర్నర్ విందుకు హాజరయ్యేవారి పార్కింగ్ ఇలా..

- రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, శాసనసభల స్పీకర్లు, శాసన మండలి ఛైర్మన్లు, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల మంత్రులకు రాజ్‌భవన్ గేట్ 1 నుంచి ప్రవేశం. బయటకు గేటు రెండు నుంచి వచ్చేలా ఏర్పాటు చేశారు.
- గులాబీ రంగు కారు పార్కింగ్ పాస్‌లు ఉన్న వారు రాజ్‌భవన్‌లోని మూడో గేటు ద్వారా ప్రవేశం.. తర్వాత అదే గేటు నుంచి బయటకు వెళ్లాలని సూచించారు.
- తెలుపు రంగు కారు పార్కింగ్ ఉన్న వారు కార్లను ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ పార్కింగ్, మెట్రో రెసిడెన్సీ నుంచి నాసర్ స్కూల్ వరకూ రాజ్‌భవన్ రోడ్డులోని ఒక లైనులో పార్కింగ్ సౌకర్యం కల్పించారు. విశ్వేశ్వరయ్య విగ్రహం నుంచి లేక్‌వ్యూ అతిథి గృహం వరకూ ఒకే లైనులో కార్లను పార్కింగ్‌కు అనుమతించారు.



సీఎం కాన్వాయ్ రిహార్సల్స్

ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్

గోల్కొండ, న్యూస్‌టుడే: గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం 9.45గంటలకు ఈ ప్రాంతంలో సంబంధిత అధికారులు ముఖ్యమంత్రి కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించారు. ప్రగతిభవన్ నుంచి మెహిదీపట్నం మీదుగా లంగర్‌హౌస్, రామ్‌దేవ్‌గుడాల నుంచి సీఎం కాన్వాయ్ వాహనశ్రేణిలో ఇంటలిజెన్స్ ఐజీ ఎం.కే.సింగ్ గోల్కొండకు చేరుకున్నారు. కోట ప్రధాన ద్వారం వద్ద ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.పి.సింగ్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం వాహనశ్రేణి రాణీమహల్ ప్రాంగణంలోని జెండా ఎగురవేయనున్న ప్రాంతానికి చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన స్టేజి మీదుకు వెళ్లిన ఎం.కే.సింగ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసులు పరేడ్ నిర్వహించారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పోలీసులు, ఇతర విభాగాల అధికారులకు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాక దుస్తుల్లోని నార్సింగికి చెందిన 300 మంది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు సందడి చేశారు. వేడుకలకు వచ్చే వారందరికి స్టేజి మీద జరిగే కార్యక్రమాలు తిలకించే అవకాశం లేకపోవడంతో భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు.

ప్రాధాన్యత క్రమంలో పతకాలందజేయాలి: సీఎస్

ప్రాధాన్యత క్రమంలో పతకాలందజేయాలని ఎస్.పి.సింగ్ అన్నారు. వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారత ప్రెసెడెన్షియల్ అవార్డుతో మొదలుకుని అవార్డులు అందజేసే విధంగా ప్రణాళిక వేసుకోవాలని అన్నారు.



సైకిల్ రైడ్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

ఉత్సాహంగా 'చక్ దే ఇండియా' సైకిల్ రైడ్





మాదాపూర్ న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ బైసైక్లింగ్ క్లబ్, సీఐఐ సంయుక్త ఆధ్వర్యంలో చక్‌దే ఇండియా పేరిట ఆదివారం ఉదయం సైకిల్‌రైడ్‌ను చేపట్టారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యువతీయువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. 5నుంచి 60 కిలోమీటర్ల వరకు వివిధ విభాగాల్లో సైకిల్ యాత్ర సాగింది. రాష్ట్ర విద్యుత్ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా, హెచ్ఎండీఏ కమిషనర్ టి.చిరంజీవులు, పురపాలక శాఖ పరిపాలన విభాగం కార్యదర్శి నవీన్‌మిట్టల్, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మలు ముఖ్యఅతిథిలుగా హాజరై జెండా ఊపి సైకిల్‌యాత్రను ప్రారంభించారు. అనంతరం అధునిక పరిజ్ఞానంతో జీపీఎస్ ఆధారంగా నడిచే స్మార్ట్‌సైకిల్‌ను వారు ఆవిష్కరించారు. ఐఏఎస్ అధికారులంతా కలిసి స్మార్ట్ సైకిళ్లపై కాసేపు సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా అజయ్‌మిశ్రా మాట్లాడుతూ సైక్లింగ్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు హైదరాబాద్ బైసైక్లింగ్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైతం సైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు అనువైన చోట సైకిల్ ట్రాక్‌లను నిర్మిస్తోందన్నారు. ఇందులో భాగంగా మూసీ నది, ఔటర్ రింగ్‌రోడ్డు ప్రాంతాల్లో ప్రత్యేక సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ జనరల్ భిక్షపతి, తెలంగాణ సీఐఐ ఛైర్మన్ రాజన్న, హైదరాబాద్ బైసైక్లింగ్ క్లబ్ ఛైర్మన్ మనోహర్, ప్రొఫెసర్ వెంకటరమణ, సీఐఐ ప్రతినిధుల శేఖర్‌రెడ్డి, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'సామరస్యతను పెంచే సంప్రదాయ ఉర్సు ఉత్సవాలు'



దర్గాను సందర్శించిన నగర పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి తదితరులు

చార్మినార్, న్యూస్‌టుడే: పాతనగరంలోని చారిత్రక దర్గాల సంప్రదాయ ఉర్సు ఉత్సవాలు ప్రజల్లో సామరస్య చైతన్యం కల్పిస్తున్నాయని నగర పోలీసుకమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పాతబస్తీ ఖాజీపురలోని హజ్రత్ ఖాజా మహబూబ్‌వుల్లా దర్గా 125వ, ఉర్సు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుకమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ శతాబ్దాల దర్గాల్లోని సంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో సామరస్య, సమైక్య స్ఫూర్తిని కల్పిస్తున్నాయన్నారు. దర్గా నిర్వాహకులు సమాజ సేవ కార్యక్రమాల్లో కూడా విస్తృతంగా పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణ, చార్మినార్, ఫలక్‌నుమా ఏసీపీలు కె.అశోక్‌చక్రవర్తి, తాజుద్దీన్, శాలిబండ, కామాటిపురా ఇన్‌స్పెక్టర్లు నల్లపు లింగయ్య, సుదర్శన్‌లతోపాటు ఖాద్రీయా ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షుడు మౌలానా సయ్యద్ అహ్మద్ హుస్సేన్ సహీద్ ఖాద్రీ, దర్గా సజ్జాదానషీన్ మౌలానా సిద్ధిక్ హుస్సేన్, మౌలానా సయ్యద్ సైపుల్లాఖాద్రీ, మౌలానా అక్బర్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు. దర్గా ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక స్ఫూర్తిని కల్పించే ఖవ్వాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.


గౌతమ్ కార్తికేయ వాడపల్లి, మూసాపేట


సుప్రీత్ తేజ, మియాపూర్
ఎం.యశ్విత, న్యూమారుతీనగర్, కొత్తపేట
రన్వితరెడ్డి, అల్మాస్‌గూడ
లాస్యప్రియ, మణికొండ
అభినవ్‌సంతోష్, కొత్తపేట
సిరిబారు, సఫిల్‌గూడ
డి.శ్రేయాన్, సిమి, పాతబోయినపల్లి


డి.కె.మోక్ష్, హైదర్‌గూడ
హీరేకార్ శివాన్ష్, కార్వాన్
చార్విక్, కేపీహెచ్‌బీ
గోలి హర్షప్రియారెడ్డి, మలక్‌పేట
శివ్‌తేజ్‌పాటిల్, కల్యాణ్‌నగర్


శ్రేష్ఠశ్రీ, వేములపల్లి, తార్నాక

మరిన్ని చిత్రాలు www.eenadu.netలో చూడండి.

చిన్ని కృష్ణయ్యా.. వెలుగు నీవయ్యా!


శ్రీకర్, నిజాంపేట


జన్వి తాలాల్, హిమాయత్‌సాగర్


కాకతీయరెడ్డి, జిల్లెలగూడ
శ్రేయాన్వి రెడ్డి, ఉప్పల్
మణిదీప్ప, బోడుప్పల్
చాతుర్య, వెస్ట్రన్‌హిల్స్, జేఎన్‌టీయూ

- 'ఈనాడు' వాట్సాప్ పిలుపునకు భారీ స్పందన
- చిన్నారులను అలంకరించి మురిసిన తల్లిదండ్రులు

చిన్ని కృష్ణుడు నడయాడిన ప్రదేశమల్లా సందడే. అల్లిబిల్లి అడుగులు వేస్తూ చేసే ఆ అల్లరి అంతా ఇంతా కాదు. అందుకే ఆ ఆబాలగోపాలుడి జన్మాష్టమిని కూడా అంతే ఉత్సాహంగా చేస్తుంటారు. ముఖ్యంగా పిల్లలను కృష్ణయ్య, గోపికలుగా అలంకరించి తల్లిదండ్రులు ముచ్చటపడుతుంటారు. పాఠశాలల్లో అయితే చూడాల్సిందే. పిల్లలంతా చక్కటి వేషధారణలతో వచ్చిన వేళ ఇప్పటికే పలుచోట్ల సంబరం నిర్వహించారు. సోమవారం శ్రీకృష్ణాష్టమి. ఈ సందర్భంగా చిన్నారులను నందగోపాలుడిగా అలంకరించి చరవాణిలో క్లిక్‌మన్పించి వాట్సాప్‌నకు పంపమన్న 'ఈనాడు' పిలుపునకు నగరవాసులు అశేషంగా స్పందించారు. తమ బుజ్జాయిలను ముస్తాబు చేసి ఇలా పొంగిపోయారు. –ఈనాడు, హైదరాబాద్


ఆరుష్, మలక్‌పేట
ఎం.అనీష్, అశోక్‌నగర్
దేవాన్ష్ కంచర్ల, ప్రగతినగర్
పి.శిశిరరాధ, కూకట్‌పల్లి
నిత్యశ్రీ, లాల్‌దర్వాజ
శ్రగ్వి, హఫీజ్‌పేట


శ్రేయాస్, మల్కాజిగిరి
జి.నిధి, కూకట్‌పల్లి
దార్విక్ నందన్, కేపీహెచ్‌బీ
విహాన్‌కృష్ణ, అంబర్‌పేట
అద్విక్ నాగులపల్లి, యూఎస్ఏ


పి.మౌక్తిక, కొంపల్లి
కేతన్‌సాయి, మణికొండ


విలోహిత్, ఖాజాగూడ
ఆరవ్ దేవగయ, బోస్టన్, యూఎస్ఏ
భానుశ్రేయాన్, మోతీనగర్
నీరజ్, రుత్విక్, బీరంగూడ
షణ్ముఖపటేల్, దమ్మాయిగూడ


ఎన్.మణిత, తిలక్‌నగర్
నందు, హయత్‌నగర్
నల్లా కౌశిక్, కేపీహెచ్‌బీ
ఎం.కౌశిక్‌నాయుడు, కేపీహెచ్‌బీ
వరద సత్య పవన్‌కుమార్, మౌలాలి
సుమంత్, ఐడీపీఎల్


లక్ష్మీవల్లభ, సుచిత్రా, జీడిమెట్ల
ఆరల్, దిల్‌సుఖ్‌నగర్
బోనగిరి కీర్తన, మాదాపూర్
రుషి, లింగంపల్లి
సుముఖ్, కౌసల్యకాలనీ, బాచుపల్లి
వివిక, వీక్షిత్, సికింద్రాబాద్
శ్రవిక, కర్మన్‌ఘాట్
రాచమల్ల లిఖిత్, రసూల్‌పుర
వై.ధనుష్‌తేజ్, సికింద్రాబాద్
ఎ.యశ్వంత్‌రెడ్డి, బోడుప్పల్
పి.అనురాగ్, కొంపల్లి
అనికేత్, పాతబస్తీ
తోట దేవాన్ష్, నిజాంపేట
అతులిత విహారి, వనస్థలిపురం
జశ్వంత్, ఎల్‌బీనగర్



ఈ చీకట్లు తొలగేదెన్నడు?

ఉప్పల్ ఐడీఏ మోడరన్ బేకరీ వద్ద గత పది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. ఈ మార్గంలో వెళ్లే వారికి... ఇబ్బందిగా ఉంది. -ఆర్.ప్రవీణ్‌రెడ్డి, లక్ష్మినారాయణ కాలనీ, ఐడీఏ ఉప్పల్



శ్రమైక సౌందర్యం!

కూలీ పనులు ముగించుకొని సాయంత్రం వేళ... లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ట్రాక్టర్‌పై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న కార్మికులు. -అశోక్‌రెడ్డి, చందానగర్



ఈ కష్టాలు ఇంతేనా?

చిలుకా నగర్‌లో మూడు వారాలుగా ఇదే పరిస్థితి. మరమ్మతు పనుల్లో జాప్యం వల్ల ప్రజలు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. -విజయ, టీచర్, పద్మావతి కాలనీ, ఉప్పల్

పౌర పాత్రికేయం

మీ చేతిలో సెల్‌ఫోన్ ఉందా? ఎక్కువ మందిని ప్రభావితం చేస్తున్న అంశాలను, విభిన్నమైన చిత్రాలను క్లిక్ మనిపించారా? వాటిని మీరూ 'ఈనాడు'కు పంపొచ్చు.

వాట్సాప్ నంబరు: 8008001763


మెయిల్: hydcitydesk@eenadu.in



ఎండా.. వాన... తోడుగా...

కోఠిలో ఉప్పల్ బస్సులు ఆగే ప్రాంతంలో షెల్టర్లను గత వేసవికి ముందు తొలగించారు. ఇప్పటి వరకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

-బి.మౌనిక, నారపల్లి



చారిత్రక జలసిరులు

ఈ బావి నిజాం కాలం నాటిది. ఓయూలో బీఈడీ కళాశాల వద్ద ఉంది. వేసవిలోనూ నిండుగా నీళ్లుంటాయి. ప్రస్తుతం చేతికి అందే ఎత్తులో ఉన్నాయి. స్వల్ప మరమ్మతులతో ఈ బావిని స్థానిక అవసరాలకు వినియోగించుకోవచ్చు.

-డాక్టర్ ఆనంద్, ఓయూ



సొగసు చూడ తరమా?

నగరంలో సిటీ బస్సుల నిర్వహణ అధ్వానంగా తయారైంది. ఈ బస్సును చూస్తే తెలుస్తుంది... కనీసం డిస్‌ప్లే బోర్డు పనిచేయడం లేదు. -ఎస్.మాధవరెడ్డి, అత్తాపూర్



అల్లుకున్న బంధం

వర్షాల వేళ... విద్యుత్తు తీగలకు ప్రమాదకరంగా అల్లుకుంటున్న తీగలు. తిరుమలగిరిలో కనిపించిన దృశ్యం.

-కంచర్ల సత్యప్రసాద్, తిరుమలగిరి

స్పందనకు వందనం





నేరెడ్‌మెట్ క్రాస్ రోడ్ శ్రీ కాలనీలో ఫుట్‌పాత్‌ను ఆక్రమించుకొని ఉన్న పాన్‌షాప్ చిత్రం 'పౌరపాత్రికేయం'లో రావడంతో... అధికారులు స్పందించి దానిని తొలగించారు.

-నరసింహారావు, నేరెడ్‌మెట్



ఎక్కడ ఆగాలి?

ఇలా అడ్డదిడ్డంగా గీతలుంటే... ఏ గీత వద్ద ఆగాలి? ఎక్కడ ఆగితే పాయింట్లు వడ్డించరో ట్రాఫిక్ అధికారులే చెప్పాలి. చాదర్‌ఘాట్ వద్ద దృశ్యం. -టీజీ రావు, వనస్థలిపురం

'బేడబుడగ జంగాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

ఓయూ, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో బేడ(బుడగ) జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్సు కళాశాల ఆవరణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు సిరిగిరి మన్నెల మాట్లాడుతూ ఇప్పటి వరకు బుడగ జంగాలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి లబ్ధి లభించలేదని అందుకు తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ సాధన కోసం ఈ నెల 17న వికారాబాద్‌లో, 20న వనపర్తిలో, 30న కరీంనగర్ జిల్లాలో, సెప్టెంబర్ 15న నల్గొండ జిల్లాలో సభలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సెన్సార్‌బోర్డు సభ్యుడిగా మాదరి చంద్రశేఖర్



చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)హైదరాబాద్ రీజియన్ సభ్యుడిగా పాతబస్తీ ఉప్పుగూడ నరహరినగర్‌కు చెందిన మాదరి చంద్రశేఖర్ నియమితులయ్యారు. సీబీఎఫ్‌సీ ప్రాంతీయ అధికారి పి.వి.ఆర్.రాజశేఖరం ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. భాజపాలో రెండు దశాబ్దాలుగా క్రియాశీలక నేతగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ప్రస్తుతం భాజపా ఎస్సీ మోర్చా నగర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మాదరి చంద్రశేఖర్ రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సెన్సార్ బోర్డు సభ్యుడిగా సినీపరిశ్రమకు, సమాజానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.

రాజ్యాంగాన్ని అమలు చేసుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది

● బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్ రాములు



సీడీ ఆవిష్కరిస్తున్న బీఎస్ రాములు, జస్టిస్‌లు చంద్రయ్య, యతిరాజు తదితరులు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: రాజ్యాంగాన్ని అమలు చేసుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్ రాములు అన్నారు. ఆదివారం రాత్రి సుందరయ్య కళానిలయంలో ఏబూషి పోశం పటేల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాముల రాంచందర్‌రావు రచన, స్వరకల్పన, గానం చేసిన డా.బీఆర్.అంబేడ్కర్ ఒగ్గు కథ సీడీని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యతిరాజు, విశ్రాంత జస్టిస్ చంద్రయ్యతో కలసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం బీఎస్ రాములు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు డా.బీఆర్.అంబేడ్కర్ స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. రచయిత పాముల రాంచందర్‌రావు 45 ఏళ్లుగా సామాజిక ఉద్యమ స్ఫూర్తితో పాటలు రాస్తున్నారని కొనియాడారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ శిరోమణి వంశీరాజు, ఎస్బీఐ పూర్వ డీజీఎం త్రినాథరావు, కాచం సత్యనారాయణగుప్తా, పల్లపు రవీందర్‌రెడ్డి, ఇనుగాల భీంరావు, దైవజ్ఞశర్మ, కటకం నర్సింగరావు, సంస్థ ఛైర్మన్ ఏబూషి పోశం యాదగిరి, మురళిచారి పాల్గొన్నారు.

రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నాగోలు, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఎల్బీనగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. నాగోలు ఆదర్శ్‌నగర్‌లో నివసించే శేష సోమశేఖర్(40) స్వస్థలం అమలాపురం. పౌరోహిత్యం చేస్తూ జీవనం సాగిస్తున్న ఆయన ఇటీవలే ఓ పైపుల కంపెనీలో పనికి కుదిరాడు. సంబంధిత శిక్షణ కోసం ఈ నెల 10వ తేదీన సూర్యాపేటకు వెళ్లి తిరిగి వస్తూ రాత్రి 9.30 గంటల సమయంలో స్నేహపురి బస్టాపు వద్ద బస్సు దిగి ఆదర్శ్ నగర్ వైపు రోడ్డు దాటుతుండగా ఎల్బీనగర్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం అతడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో సోమశేఖర్ తలకు తీవ్రగాయాలవగా కామినేని ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం మృతి చెందాడు. కేసు పోలీసుల దర్యాప్తులో ఉంది.

సుపరిణామం..!

- అంతటా పెరుగుతున్న 'హాజరు'
- విధులకు సకాలంలో అధ్యాపకులు
- ఇంజినీరింగ్‌లో సక్రమంగా తరగతులు
- జేఎన్‌టీయూహెచ్‌లో ఫలితాలిస్తున్న బయోమెట్రిక్



ఈనాడు, హైదరాబాద్

జేఎన్‌టీయూహెచ్‌కు న్యాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ వచ్చేందుకు బయోమెట్రిక్ విధానం కలిసి రానుంది. వర్సిటీ వీసీగా ఎ.వేణుగోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటినుంచి బయోమెట్రిక్ విధానంపై దృష్టిపెట్టారు. తరగతులు సక్రమంగా జరగాలంటే అధ్యాపకులు సకాలంలో విధులకు హాజరుకావాలని గుర్తించారు. బయోమెట్రిక్ విధానాన్ని బోధకులకు తొలుత అమలులోకి తీసుకొచ్చారు. తర్వాత విద్యార్థులకు ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఇదే విధానాన్ని అన్ని అనుబంధ గుర్తింపు కళాశాలలకు విస్తరించారు. ఆయా కళాశాలల్లో అధ్యాపకుల సమాచారాన్ని కంప్యూటరీకరించారు. వారి హాజరుశాతాన్ని ఎప్పటికప్పుడు వర్సిటీకి అనుసంధానం చేసే విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ఫలితంగా జేఎన్‌టీయూహెచ్‌తో పాటు అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న కళాశాలల్లో అధ్యాపకులు సకాలంలో విధులకు హాజరవుతున్నారు. గతంతో పోల్చితే తరగతులు దాదాపు చాలాచోట్ల సక్రమంగా జరుగుతున్నాయి. దీంతో విద్యార్థులు సమయానికి తరగతులకు హాజరవుతున్నారు. ఛాయిస్‌బేస్డ్ క్రెడిట్‌సిస్టమ్(సీబీఎస్‌ఈ) విధానం అమలుతో డిటెన్షన్ తెరమీదకు వచ్చింది. ఏ తరగతులోనైనా కనీసం 50శాతం గ్రేడ్ పాయింట్లను విద్యార్థి సాధించకపోతే తర్వాతి ఏడాదిలోకి ప్రవేశించేది లేదు. దీంతో విద్యార్థులు చదువుపై దృష్టిపెడుతున్నారు. ప్రతి సెమిస్టర్‌లోను ఆయా గ్రేడ్‌పాయింట్లు ఎంతో కీలకంగా మారాయి. విద్యార్థి ఆ గ్రేడ్ పాయింట్లును సాధించకపోతే ఏడాది వృథాకానుంది. ప్రతీ ఏడాదిలో గ్రేడ్‌పాయింట్లు ఎంతో ముఖ్యం. దీంతో జేఎన్‌టీయూహెచ్‌తోపాటు అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న పలు కళాశాలల్లో విద్యార్థులు సక్రమంగా హాజరుకావడం వర్సిటీకి మంచి పరిణామంగా మారింది. ఇది వర్సిటీకి న్యాక్‌లో మంచి గ్రేడ్ వచ్చేందుకు దోహదపడనుంది.

ఉత్తీర్ణతకు కీలకంగా మారిన హాజరు..

'పదోతరగతి మాదిరిగా కాకుండా కళాశాల స్థాయికి వస్తే తరగతులకు విద్యార్థులు ఎప్పుడైనా వెళ్లచ్చు.. తరగతి గదులనుంచి ఎప్పుడైనా బయటకు వచ్చేయవచ్చు..' అనే విధానానికి జేఎన్‌టీయూహెచ్ తెరవేసింది. విద్యార్థులు సక్రమంగా తరగతులకు హాజరైతేనే నాణ్యమైన విద్య పొందగలరనే ఉద్దేశంతో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని వర్సిటీ అధికారులు అమలులోకి తీసుకొచ్చారు. ఇప్పటికే అధ్యాపకులకు అమలులోకి తెచ్చారు. విద్యార్థులకు అమలుచేసేందుకు రంగం సిద్ధం చేసుకోవాలని అన్ని కళాశాలలకు వర్సిటీ ఆదేశించింది. కొత్త విధానంతో సకాలంలో తరగతులు జరుగుతున్నాయి. విద్యార్థులు దాదాపు తరగతి గదుల్లో ఉంటున్నారు. 75శాతం హాజరు ఉంటేనే విద్యార్థులు ఇకనుంచి పరీక్షలు రాసేందుకు అర్హులు. ఏదైన అనారోగ్యపరమైన ఇబ్బందులు ఉంటే విద్యార్థికి మరో పదిశాతం మినహాయింపు ఇవ్వనున్నారు. అంటే 65శాతం హాజరు తప్పనిసరిగా అందరు విద్యార్థులకు ఉండాల్సిందే. లేదంటే పరీక్షలకు అనుమతించరు. ఈ విధానం అమలులోకి రావడంతో విద్యార్థులు తరగతి గదుల్లోనే ఉంటున్నారు. పెరిగిన హాజరు విధానం న్యాక్ గ్రేడ్‌కు కలిసొచ్చే అంశంకానుంది.

ఫీజు రీఎంబర్స్‌మెంటుకు ఇదే ముఖ్యం..

అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ విధానం విధిగా అమలుచేయాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. విద్యార్థులకు 75 శాతం హాజరు ఉంటేనే బోధనా రుసుం చెల్లించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లో అక్రమాలను తెరపడనుంది. విద్యార్థులు సక్రమంగా తరగతులకు రాకున్నా.. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీఎంబర్స్‌మెంటు నిధులే లక్ష్యంగా హాజరును వేసేస్తున్నారనే ఆరోపణలు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ విధానం విధిగా అమలు చేయాలని ఆదేశాలను ప్రభుత్వం జారీచేసింది. దీన్ని జేఎన్‌టీయూహెచ్.. పరిగణనలోకి తీసుకొంది. బయోమెట్రిక్ విధానాన్ని ఈ ఏడాది నుంచి అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే అధ్యాపకులకు విధిగా అమలు చేస్తోంది.



న్యాక్‌లో మంచి గ్రేడ్ సాధించడమే లక్ష్యం..

-ఎన్.యాదయ్య, రిజిస్ట్రార్, జేఎన్‌టీయూహెచ్

ఈనెల 17నుంచి న్యాక్ బృందం వర్సిటీలో పర్యటించనుంది. జేఎన్‌టీయూహెచ్‌కు మంచి గ్రేడ్ తేవడంపై అందరూ దృష్టిసారించాం. 2004లో న్యాక్ ఏ గ్రేడ్ వచ్చింది. 2008లో వర్సిటీ నాలుగుగా విడిపోయింది. నాటి నుంచి ఇప్పటివరకు జేఎన్‌టీయూహెచ్‌కు న్యాక్ గుర్తింపు లేదు. ఇదే తొలి గుర్తింపు కానుంది. యూజీసీ తదితర అన్ని నిధులకు న్యాక్ గుర్తింపు తప్పనిసరి. వర్సిటీ విద్యార్థులకు ఈ గుర్తింపు ఎంతగానో దోహదపడుతుంది. ఇవన్నీ దృష్టిలోపెట్టుకొని వర్సిటీకి మంచి గ్రేడ్ వచ్చేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే వర్సిటీలో విద్యార్థులకు ఎన్నో వసతులు కల్పించాం. ఆచార్యులు అందరూ కూడా మంచి గ్రేడ్ వచ్చేందుకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు.



ఇటీవల ఎంపికైన సివిల్స్ ర్యాంకర్లతో మహేష్ భగవత్ తదితరులు

ప్రజాస్వామ్యంలో అధికారుల పాత్ర గొప్పది

నారాయణగూడ, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో అధికారుల పాత్ర, బాధ్యత ఎంతో గొప్పదని రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్ అన్నారు. ఆదివారం సాయంత్రం నారాయణగూడలోని సర్దార్ పటేల్ సభా మందిరంలో 'దీక్షా' అకాడమీ ఫర్ సివిల్ సర్వీసెస్ ప్రారంభమైంది. ముఖ్యఅతిథి మహేశ్‌భగవత్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి తన జీవితంలో ఏది సాధించాలన్నా.. మంచి వ్యక్తిత్వం కలిగి, అంకితభావంతో ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి ఉమాపతి అధ్యక్షోపన్యాసం చేస్తూ.. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ ఉందని, దిశానిర్దేశనం చేస్తే జాతి రత్నాలుగా ఎదుగుతారన్నారు. 25ఏళ్లవరకు కష్టపడితే జీవితాంత హాయిగా జీవించవచ్చునని యువత తెలుసుకోవాలన్నారు. ఐఆర్ఎస్ అధికారి వైశాలి మల్హోత్రా యువతరానికి మార్గదర్శనం చేశారు. సంకల్ప్ (దిల్లీ) సంతోష్ తనేజా, ఎన్‌సీఆర్ఐ ఛైర్మన్ ప్రొ.డబ్ల్యూజీ ప్రసన్నకుమార్, ఎన్.వి.రామారావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డా.సి.ఉమామహేశ్వరరావు మాట్లాడారు.

గల్ఫ్ దేశాలకు వెళ్లేవారికి నిబంధనలపై అవగాహన

అల్వాల్, న్యూస్‌టుడే: గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే కార్మికులు, గల్ఫ్ దేశాల్లో నివసించే కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలోని గ్లోబల్ ఏంజిల్స్ స్వచ్ఛంద సంస్థ, మాగల్ఫ్ డాట్ కాం దుబాయి సంస్థల నడుమ ఓ అవగాహన ఒప్పందం జరిగింది. ఆదివారం నగరంలో జరిగిన కార్యక్రమంలో ఆయా సంస్థల అధ్యక్షులు యుమున పాఠక్, శ్రీకాంత్ చిత్తర్వులు ఈ ఒప్పందం చేసుకొన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులు దళారుల వల్ల మోసపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో తమ సంస్థలు నియమ నిబంధనలు, సంక్షేమ పథకాలపై అంతర్జాల వేదిక ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. మాగల్ఫ్ డాట్ కాం వేదిక పూర్తిగా తెలుగులో ప్రచురితమయ్యే అంతర్జాల వేదిక అని శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంస్థల డైరెక్టర్లు అజిత్‌కుమార్, శిల్పారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

మల్లేశ్వరాలయ అభివృద్ధికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: విజయవాడ ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరాలయ అభివృద్ధికి హైదరాబాద్ నివాసి జమ్ము సూర్యవెంకటగణేష్ కుటుంబం రూ.2,60,700 విరాళాన్ని ఆదివారం అందజేసింది. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో దాత కుటుంబానికి వేదపండితులు ఆశీర్వచనం చేయగా సూపరింటెండెంట్ శ్రీనివాసరావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

జూనియర్ సివిల్ జడ్జి నమూనా పరీక్ష



పరీక్ష పేపర్ విడుదల చేసిన తిరుపతివర్మ తదితరులు

కవాడిగూడ: జూనియర్ సివిల్ జడ్జి నమూనా పరీక్షను తెలంగాణ జాగృతి న్యాయ విభాగం నిర్వహించింది. ఆదివారం చిక్కడపల్లిలోని పెండెకంటి లా కాలేజీలో జరిగిన పరీక్షకు అన్ని జిల్లాల నుంచి 280 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి న్యాయ విభాగం అధ్యక్షుడు తిరుపతివర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో 19 జివిల్ జడ్జి పోస్టులు భర్తీ చేయబోతున్నారని తెలిపారు. పోటీ తీవ్రంగా ఉండటంతో అభ్యర్థులకు ముందస్తుగా మోడల్ పరీక్ష నిర్వహించామన్నారు. తె.జాగృతి న్యాయ విభాగం నాయకులు శ్రీనివాస్‌రావు, ఫయింఉల్లా, కృష్ణ, కిరణ్ తదితరులు పరీక్షలను పర్యవేక్షించారు.

ప్యాట్స్ టీవీ పురస్కారాలు ప్రదానం 17న

నారాయణగూడ, న్యూస్‌టుడే: టీవీ రంగంలోని కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఏడేళ్లుగా అందజేస్తున్న 'ప్యాట్స్ టీవీ' పురస్కారాలు ఈ సారి ఈనెల 17న రవీంద్రభారతి వేదికపై అందజేయనున్నారు. పద్మమోహన ఆర్ట్స్ 27వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పురస్కారాలను అందజేస్తున్నట్లు నిర్వాహకులు దేపల్లె యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని తెలుగు ఛానల్స్‌లో ప్రసారమయ్యే కార్యక్రమాలతో పాటు వివిధ విభాగాల్లో దాదాపు 50 కేటగిరీల్లో పురస్కారాలు ఇస్తున్నామన్నారు. ఈ టీవీకి పది పురస్కారాలు వచ్చినట్లు తెలిపారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కోనేరు లక్ష్మి

ఈనాడు, హైదరాబాద్: బహుముఖ ప్రజ్ఞా పాటవాల ప్రదర్శనకుగాను కోనేరు లక్ష్మీప్రమీలకు 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం లభించిందని నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తాను క్విజ్‌పోటీల్లో అనేక బహుమతులు గెలుచుకోవడం నుంచి 60 ఏళ్ల వయసులో రాష్ట్ర, జాతీయ స్థాయి యోగా పోటీల్లో పలు పురస్కారాలు సాధించినట్లు ప్రమీల తెలిపారు. చిన్నతనంలో ఆగిపోయిన చదువును వివాహం అనంతరం కొనసాగించి బీఏ, ఎంఏ, ఎంఫిల్, పీహెచ్‌డీ వరకు పూర్తిచేసినట్లు వివరించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చింతలపట్ల వెంకటాచారి ఇటీవల ధ్రువపత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు.

రూ.41లక్షల పాత నోట్లు స్వాధీనం.. ఇద్దరి అరెస్టు



స్వాధీనం చేసుకున్న పాతనోట్లు, నిందితులు


ఆబిడ్స్, న్యూస్‌టుడే: రద్దయిన రూ.1000, రూ.500ల నోట్లను మార్పించుకునే ప్రయత్నంలో ఉన్న ఇద్దరు నిందితులు పోలీసులకు చిక్కారు. వీరి నుంచి రూ.41లక్షల పాత వెయ్యి, అయిదువందల నోట్లను స్వాధీనం చేసుకున్నారు. నగర పోలీసు కమిషనరు టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఈ కేసును ఛేదించి ఆబిడ్స్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌కు చెందిన సివిల్ కాంట్రాక్టరు పి.కిరణ్‌కుమార్, చందానగర్‌కు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి రాపోలు ప్రవీణ్‌రాజ్‌లు రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో భాగస్వాములు. వీరివద్ద రద్దయిన పాత వెయ్యి, అయిదువందల నోట్లు పెద్దఎత్తున నిల్వఉన్నట్లు సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి జరిపి పట్టుకున్నారు. రూ.41లక్షల విలువైన పాత నోట్లను స్వాధీనం చేసుకున్నారు. నలభై శాతం కమీషన్ ఇచ్చి వీటిని మార్పించుకునే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో వీరు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఈ నోట్ల మార్పిడికి పాల్పడుతున్న ముఠా సభ్యులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ కేసును ఆబిడ్స్ పోలీసులకు అప్పగించారు. దాడిలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ లింబారెడ్డితో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



విజేతగా నిలిచిన హైదరాబాద్ బాలుర జట్టు

త్రోబాల్ పోటీల విజేతలు హైదరాబాద్, రంగారెడ్డి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని ప్రభుత్వోన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 3వ జూనియర్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో హైదరాబాద్ బాలుర జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్ పోటీల్లో నిజామాబాద్ జట్టుపై హైదరాబాద్ జట్టు గెలుపొందింది. బాలికల విభాగంలో హైదరాబాద్ జట్టుపై రంగారెడ్డి జిల్లా జట్టు గెలిచి విజేతగా నిలిచింది. వ్యాపారవేత్తలు ఖాజీ నజీముద్దీన్, కృష్ణంరాజులు విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి జగన్‌మోహన్ పర్యవేక్షించారు.


మియాపూర్ సర్వేనెంబరు 28 ప్రాంతం..

ఎనిమీ ఎవరో!

మియాపూర్ భూములపై సీఆర్ పీఎఫ్ ఆందోళన

హద్దులు తెలియక తికమక. . 'రెవెన్యూ'లో లేని కదలిక

న్యూస్‌టుడే, శేరిలింగంపల్లి

వేలాది కోట్ల విలువైన భూములవి.. పర్యవేక్షించాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోలేదు.. అక్రమంగా, యథేచ్ఛగా ప్రైవేటు వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారు.. ఎట్టకేలకు సీఆర్‌పీఎఫ్‌కు భూములు కేటాయించినా ప్రయోజనం లేకుండాపోయింది. వారు వచ్చి క్యాంపులు ఏర్పాటు చేసినా.. ఆ భూములు ఎక్కడున్నాయో తెలియదు.. ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియక తికమక పడుతున్న పరిస్థితి. మియాపూర్‌లో జరిగిన భూ కుంభకోణం వ్యవహారంలో వివాదమైన భూముల విషయంలో ఇప్పుడు సీఆర్‌పీఎఫ్ సీ- 39 బెటాలియన్ ఆందోళన చెందుతోంది. తమకు కేంద్ర ప్రభుత్వం భూములు కేటాయిచిందని సంబర పడాలో.. లేక ఆ భూముల పరిధి ఎక్కడి నుంచి ఎక్కడో తెలియక అయోమయ పడాలో తెలియని పరిస్థితి. స్థలం హద్దులను స్థానిక రెవెన్యూ అధికారులు చూపకపోవడంతో సీఆర్‌పీఎఫ్ సీ- 39 అధికారులు ముందడుగు వేయలేక పోతున్నారు.

నిర్ణయం తీసుకోని ఫలితం..

శేరిలింగంపల్లి మండలం మియాపూర్ సర్వే నం.28లో 384.15 ఎకరాల ఎనిమీ ప్రాపర్టీ(కస్టోడియన్ ల్యాండ్) ఉంది. దేశ విభజన సమయంలో పాకిస్థాన్ తరలి వెళ్లిన వారి భూమి ఇది. సాధారణంగా దేశంలో ఇలాంటి భూములు ఎక్కడున్నా.. కేంద్ర ప్రభుత్వమే పర్యవేక్షిస్తుంది. హోం మంత్రిత్వ శాఖ ముంబయిలో కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీస్ సంస్థను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తోంది. దీన్ని రక్షించడంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత ఇచ్చారు. ఈ భూములు ఆక్రమణకు గురి కావడంతోపాటు పెద్దఎత్తున నిర్మాణాలు రావడంతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లోని భూముల్ని ఆర్మీ, సీఆర్‌పీఎఫ్‌కు కేటాయించాలని సదరు సంస్థ నిర్ణయించింది. సీఆర్‌పీఎఫ్ సీ-39 బెటాలియన్ ఆధ్వర్యంలో మియాపూర్ సర్వే నం.28లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. తమకు కేటాయించిన భూమికి హద్దులు చూపాలని సీఆర్‌పీఎఫ్ సీ-39 కమాండెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. దీనికి ఆ భూమిని తమకే అప్పగించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తర్వాత కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ విషయంలో అటు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎలాంఇ నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు మియాపూర్ సర్వే నం.28లో 145.26ఎకరాల భూమిని అక్రమార్కులు అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారు.

ఇదీ కథాకమామీషు

వాస్తవానికి ఈ భూమి విషయంలో గత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అత్యుత్సాహం ప్రదర్శించాయి. సర్వే నం.28 భూమి 384.15 ఎకరాల భూమిని ప్రభుత్వం గతంలోనే హుడాకు కేటాయించడంతో దాదాపు 132.30 ఎకరాల భూమిని సదరు సంస్థ లేఅవుట్ చేసి విక్రయించింది. అలాగే మెట్రో రైల్‌కు 104 ఎకరాలు అందించారు. ఇదే సర్వే నంబరులోని నడిగడ్డ తండా తదితర ప్రాంతాల్లో మరో 30 ఎకరాల వరకు ఉండవచ్చని అధికారులు అంచనా. ఇటీవల వెలుగు చూసిన భూ కుంభకోణంలో 145.26 ఎకరాలు అక్రమ రిజిస్టేషన్లకు పాల్పడ్డారు. మరికొందరు పక్క సర్వే నంబర్లు చూపించి ఇక్కడి భూమిని ఆక్రమిస్తున్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో బ్యాంకుల నుంచి భారీగా రుణాలు తీసుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఇవే భూములను సీఆర్‌పీఎఫ్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయిచిన నేపథ్యంలో ఆ విభాగం అధికారులు తమకు భూములు ఎక్కడ నుంచి ఎక్కడ వరకు తీసుకోవాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. వాస్తవానికి ఉండాల్సిన భూమి కంటే తక్కువగా ఉండటం.. ఆక్రమణలు చోటు చేసుకోవడం.. అక్రమ రిజిస్ట్రేషన్లు.. ఇవన్నీ సీఆర్‌పీఎఫ్ అధికారులనే ఆందోళన కలిగించేవే. ఇప్పటికే ఈ విషయాన్ని సీబీఐ దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో వారి దర్యాప్తు జరగాల్సి ఉంది.

భూములపై ఆరా..?

భూమికి సంబంధించిన వివరాలపై సీఆర్‌పీఎఫ్ అధికారులతోపాటు శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నుంచి సీబీఐ అధికారులు వివరాలు తీసుకున్నారు. సర్వే నం.28లో భూమి.. ఎంత విస్తీర్ణంలో ఉంది.. స్థానికంగా రెవిన్యూ రికార్డుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ స్థలాన్ని ఎవరెవరికి కేటాయించారు..! ఎంతెంత ఏ సమయంలో కేటాయించారు.. తదితర వివరాలు సిబ్బంది నుంచి తీసుకున్నారు. ఇలా ఎనిమీ ప్రాపర్టీకి సంబంధించి గతంలో జరిగిన వ్యవహారాలు, ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు.

జామియత్ ఉలేమా హింద్ మతసామరస్య శాంతి ర్యాలీ

గోల్నాక, న్యూస్‌టుడే: దేశంలో మత సామరస్యం వెల్లివిరియాలని, కులాలు, మతాల మధ్య అంతరాలు తొలగి సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుతూ అంబర్‌పేటకు చెందిన తెలంగాణ, ఏపీ జామియత్ ఉలేమా హింద్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆదివారం నెక్లెస్ రోడ్డులో ర్యాలీని ప్రజాగాయకుడు గద్దర్, జామియత్ ఉలేమా హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ అహమ్మద్ ప్రారంభించారు. శాంతి ర్యాలీని దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి హజ్రత్ మౌలానా మహమూద్ మదనీ ప్రారంభించారని అహమ్మద్ తెలిపారు. ఈ రోజే ఏపీ, తెలంగాణలోని జిల్లా కేంద్రాలు, నగరాలు, పట్టణాలలో 192 చోట్ల శాంతి ర్యాలీ నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో జామియత్ ఉలేమా హింద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీర్ కలిక్ అహమ్మద్ సాబేర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ముఫ్తీ అబ్దుల్ ముగనీ మజహ్రీ, అబ్దుల్ ముసద్దకుల్ ఖాస్మీ, అబ్దుల్ కవి, ఉలేమా సంస్థ ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు రంగారెడ్డి జిల్లాకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



శాంతి ర్యాలీలో ప్రజా గాయకుడు గద్దర్, హాఫీజ్ పీర్ షబ్బీర్ అహమ్మద్ తదితరులు

ఉజ్జయిని మహంకాళీకి మిఠాయిల సమర్పణ

శ్రావణమాస విశిష్ట పూజల్లో భాగంగా ఆదివారం ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి 56 రకాల మిఠాయిలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక బోనం కూడా మహంకాళికి సమర్పించారు. ఆదివారం భారీగా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈఓ అన్నపూర్ణ, కార్పొరేటర్ అరుణతో కలసి మధ్యాహ్నం అమ్మవారి భక్తురాలు శ్యామల నెత్తిన బోనంతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు జగదీష్ ప్రసాద్ వర్మ మిఠాయిలు పంపిణీ చేశారు.

–న్యూస్‌టుడే, బన్సీలాల్‌పేట్


అమ్మవారికి సమర్పించిన 56 రకాల మిఠాయిలు


బోనంతో వస్తున్న శ్యామల, పక్కన కార్పొరేటర్ అరుణ, ఈఓ అన్నపూర్ణ

సుధాకార్ మ్యూజియంలో రూపుదిద్దుకుంటున్న
జాతీయ తిరంగ జెండా కారు

చార్మినార్, న్యూస్‌టుడే: బహదూర్‌పురా చౌరస్తాలోని సుధాకార్ మ్యూజియం నిర్వహకుడు కొత్తగా భారత జాతీయ పతాకంతో కారును రూపొందిస్తున్నారు. పంద్రాగస్టుకు జాతీయ జెండా కారు సిద్ధమై జనంలో దేశభక్తి స్ఫూర్తిని కల్పిస్తూ.. రహదారిపై పరుగులుతీయనుంది. నాలుగునెలలుగా నేషనల్ ఫ్లాగ్ కారును రూపొందించే పనులు బహదూర్‌పురా మ్యూజియంలో కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు అతిపొడవైన మొబైల్ జాతీయ జెండాను ఎవరూ రూపొందించలేదని సుధాకార్ మ్యూజియం నిర్వహకుడు సుధాకర్ ఆదివారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు వివరించారు. సుధాకర్ మ్యూజియంలో ఇప్పటి వరకు 54 వాకీ కార్లు రూపుదిద్దుకున్నాయి. వీటిలో గిన్నిస్‌బుక్ రికార్డు సాధించిన 42 అడుగుల ఎత్తైన ట్రైసైకిల్‌తోపాటు స్టేషనరీకారు, బ్యాట్, బంతి, శివలింగం... తదితర కార్లు ఉన్నాయి. సుధాకర్ మ్యూజియంలో జాతీయ జెండా కారు యాభైఅయిదోది. కొత్తగా రూపుదిద్దుకుంటున్న 55వ, వాకీ కారుగా జాతీయ జెండా కారును రూపొందించడానికి ఆటో రిక్షా ఇంజన్‌ను వినియోగిస్తున్నారు. దీనికి ముప్పై మూడు చక్రాలను అమర్చారు. దీనిపై తిరంగ జెండా 80అడుగుల పొడువు, 8అడుగుల ఎత్తుతో ఉంటుంది. పైన కాషాయం, నడుమ తెలుపు, మధ్యలో అశోకచక్రంతోపాటు కింద వరుసలో ఆకుపచ్చని వస్త్రాల కొలతలు పూర్తి చేశారు. సోమవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో జాతీయతిరంగ జెండా రూపుదిద్దుకుంటుందని సుధాకర్ వివరించారు. కొత్తగా రూపుదిద్దుకునే జాతీయ జెండా కారును ప్రభుత్వ, పోలీసు అధికారులు అనుమతిస్తే.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున చార్మినార్ వద్ద ప్రదర్శనగా ఏర్పాటు చేస్తామన్నారు.


తయారీ దశలో ఉన్న జెండా కారు..

సాంకేతిక లోపంతో వెనక్కి వచ్చిన కార్గో విమానం

శంషాబాద్ గ్రామీణ: షార్జాకు బయలుదేరిన అంతర్జాతీయ కార్గో విమానం మార్గమధ్యలో సాంకేతిక లోపం తలెత్తడంతో అత్యవసరంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగింది. విమానాశ్రయ వర్గాల వివరాల ప్రకారం.. టీజెడ్ఎస్310 కార్గో విమానం శంషాబాద్ కార్గో టర్మినల్లో సరకు నింపుకొని ఆదివారం ఉదయం 7.39గంటలకు టేకాఫ్ తీసుకుంది. గంట తర్వాత ఇంజిన్‌లో సాంకేతిక లోపాన్ని గమనించిన పైలట్ వెంటనే శంషాబాద్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. వారి ఆదేశాల మేరకు వెనక్కి వచ్చిన విమానం ఉదయం 9.10గంటలకు సురక్షితంగా ల్యాండింగ్ కావడంతో విమానాశ్రయం అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

వాటి జీవం.. మాకు జీవితం

కొండాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న చేపల మార్కెట్‌లో ఆదివారం కనిపించిన చిత్రమిది. సిలిండర్ ద్వారా నీటిలో చాపకు ఆక్సిజన్ అందిస్తూ బతికుండేలా చేస్తున్నారు.

